# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 188 | శుక్రవారం 04-07-2025 | పేజీలు : 12 | వెల-3








## పొంగుతున్న తుంగభద్ర

**డ్యాంలో 78.01 టీఎంసీలు.. 20 గేట్లెత్తి దిగువకు నీరు విడుదల**

**శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..**

**875 అడుగులకు నీటిమట్టం**

**పోలవరం వద్ద గోదావరి పరవళ్లు**

ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యాంలో గురువారం సాయంత్రం 3 గంటలకు 78.01 టీఎంసీలు నీరు చేరింది. డ్యాం గరిష‘ నీటి మట్టం 1,633 అడుగులు, పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు. అయితే గతేడాది 19వ నంబరు గేటు కొట్టుకుపోవడం, మిగిలిన గేట్లు కూడా పటుత్వం దెబ్బతిన్నదని నిపుణులు సూచన మేరకు 80 టీఎంసీలే నిల్వ చేస్తున్నారు. ప్రస్తుతం 28,932 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టులో 78.01 టీఎంసీలు నిల్వ చేసి, 20 గేట్లు రెండున్నర అడుగుల చొప్పున ఎత్తి దిగువకు 58,260 క్యూసెక్కులు విడుదల చేశారు. దీంతో

## రేపటి నుంచి అన్నదాత సుఖీభవ ఫిర్యాదుల స్వీకరణ

అన్నదాత-సుఖీభవ పథకం అర్హతకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి శనివారం నుంచి రైతుసేవా కేంద్రాల్లో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. గ్రీవెన్స్ మాడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేస్తామని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో డేటా సరిచేయించుకోకపోతే.. అన్నదాత-సుఖీభవ-పీఎం కిసాన్ వంటి పథకాలకు అనర్హులు అవుతారని చెప్పారు. భూ ఖాతాదారు చనిపోయిన సందర్భంలో వెబ్‌ల్యాండ్, అడంగల్, 1బీల్లో వారసత్వ వివరాలు చేర్చకపోయినా సమస్య ఏర్పడుతుందన్నారు. ఆటోమ్యూటేషన్ గ్రామాల్లో 5 వేలపైన సిరీస్ ఖాతాలను క్షేత్రస్థాయి సిబ్బంది నోషనల్‌గా భావించే అవకాశం ఉండటం, సాంకేతిక లోపంతో వాస్తవంగా భూమి ఉన్నా.. ఎలాంటి భూమి లేని ఖాతాలుగా నమోదవడం, డేటా లోపాలతో విస్తీర?ం కనిపించకపోవడం వంటి సమస్యలపై గ్రీవెన్స్ మాడ్యూల్ ద్వారా అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం విషయంలో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అంశాలపై వ్యవసాయ అధికారులు పూర్తిఅవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాగా ఉమ్మడి నెల్లూరు, గోదావరి జిల్లాల్లో ఈ తరహా సమస్యలు ఎక్కువగా ఉండగా, గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వేతో మరిన్ని సమస్యలు అధికంగా ఉత్పన్నమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రతిబంధకాలను తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

## కుప్పంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు**

**ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ**

**ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం**

**వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు**

**దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక**

ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు.

ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్ మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది.

## ఏపీ లిక్కర్ స్కాం..

**లిక్కర్ స్కామ్ నిందితులు ధనుంజయరెడ్డి, కృష?మోహన్ రెడ్డిల బెయిల్ పిటిషన్‌లను డిస్మిస్ చేసిన ఏసీబీ కోర్టు**

**ఈ ఇద్దరు నిందితులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు**

**తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు**

## బనకచర్లపై రాహుల్ మౌనం కుట్రపూరితమే!

**బీజేపీతో కలిసి పని చేస్తున్నారని కేటీఆర్ ఆరోపణ**

బనకచర్ల ప్రాజెక్టు అంశంపై రాహుల్ గాంధీ మౌనంగా ఉండటం కుట్రపూరితమేనని, తెలంగాణకు ద్రోహం చేసేందుకు ఆయన బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎంతపెరిగినా గొర్రెకు బెత్తడేతోక అన్నట్లు ప్రతిపక్షనేతగా రాహుల్ ఏడాదికాలంగా సాధించింది ఏమీలేదని ఎక్స్‌వేదికగా ఆయన ఎద్దేవా చేశారు.గోదావరిలో తెలంగాణకు న్యాయంగా



## ప్రధాని మోదీకి ఘనా అత్యున్నత పురస్కారం

**‘ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా’ అవార్డు ప్రదానం**

**ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమాని మహామ చేతుల మీదుగా సత్కారం**

**పురస్కారాన్ని 140 కోట్ల భారతీయులకు అంకితమిచ్చిన ప్రధాని**

**మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో పర్యటిస్తున్న భారత ప్రధాని**

**ఇరు దేశాల సంబంధాలు సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంపు**

భారత ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆయన విశిష‘ రాజనీతిజ్ఞతకు, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన నాయకత్వానికి గుర్తింపుగా పశ్చిమ ఆఫ్రికా దేశమైన ఘనా తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ‘ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా’తో సత్కరించింది. బుధవారం ఘనా రాజధాని అక్రలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమాని మహామ స్వయంగా ఈ అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తాను 140 కోట్ల మంది భారతీయుల తరఫున స్వీకరిస్తున్నానని తెలిపారు. భారత యువత ఆకాంక్షలకు, దేశ సాంస్కృతిక వైవిధ్యానికి, అలాగే భారత్-ఘనా మధ్య ఉన్న చారిత్రక బంధానికి ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రత్యేక గౌరవం అందించినందుకు ఘనా ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధాని క ృతజ్ఞతలు తెలియజేశారు. “ఘనా అత్యున్నత పురస్కారం అందుకోవడం గౌరవంగా ఉంది. ఇది భారత్-ఘనా మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలకు నిదర్శనం” అని ప్రధాని మోదీ ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. ప్రధాని మోదీకి ఈ పురస్కారం లభించడంపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందించింది. గ్లోబల్ సౌత్ దేశాల వాణిని బలోపేతం చేయడానికి మోదీ చేస్తున్న నిరంతర క ృషికి లభించిన గుర్తింపు ఇదని విదేశాంగ మంత్రి



## 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశక్తి




ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లతో ‘జూమ్’ తరగతులల విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల బోధన

## తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో భారీ అగ్నిప్రమాదం



తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం వద్ద అగ్నిప్రమాదం

రెండు దుకాణాలు, చలువ పందిళ్లు దగ్ధం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు భావిస్తున్న అధికారులు

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ



# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

**నిన్న జైలు నుంచి విడుదలైన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఈ రోజు వైసీపీ అధినేత జగన్‌తో భేటీ కష్టకాలంలో అండగా నిలిచినందుకు అధినేతకు కృతజ్ఞతలు వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్ దాదాపు 140 రోజుల పాటు జైల్లో ఉన్న వంశీ**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.

కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ కేసుల కారణంగానే ఆయన సుమారు నాలుగున్నర నెలల పాటు విజయవాడ జైలులో ఉండాల్సి వచ్చిందని వారు దుయ్యబడుతున్నారు. వంశీకి న్యాయస్థానంలో బెయిల్ లభించినా, దానిని రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించడంతో ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు.

# చివరి ఆశలూ ఆవిరే!

పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతైన వారి ఆచూకీ విషయంలో బాధితుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రమాదం జరిగి నాలుగు రోజులైనా కూడా పది మంది ఆచూకీ లభించలేదు. దురెటన జరిగిన స్థలంలో గురువారం సాయంత్రానికి శిథిలాలన్నీ తొలగించినా మ ృతదేహాలేవీ లభించలేదు. శిథిలాలను కాస్త దూరంగా ఖాళీ స్థలంలో పోసి, అణువణువు జల్లెడపడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని కాలిపోయిన చిన్న చిన్న మాంసపు ముద్దలు, ఎముకల ముక్కలు మాత్రమే లభించినట్టు తెలిసింది. అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు ఆ భాగాలను పరిశీలన కోసం పంపించారు. మరోవైపు బాధిత కుటుంబాల ఆందోళనకు అంతులేకుండా పోయింది. వారంతా పరిశ్రమ, మార్చురీ, క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న ఆస్పత్రుల వద్ద ప్రతి ఒక్కరికీ సెల్‌ఫోన్లలో తమవారి ఫొటోలను చూపిస్తూ.. జాడ కోసం తిరుగుతున్నారు. నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నామని, ఎక్కడా తమవారి ఆనవాళ్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమవారి శరీర భాగాలైనా, ఎముకలైనా అప్పగిస్తే.. అంతిమ సంస్కారాలు నిర్వహించుకుంటామంటూ అధికారులను ప్రాధేయపడుతున్నారు. మరోవైపు.. సిగాచి పరిశ్రమలో కూలిన ప్లాంటుతోపాటు మూడంతస్తుల భవన శిథిలాల తొలగింపు పూర్తయింది. శిథిలాల్లో శరీర భాగాలు, ఎముకలు, ఇతర ఆధారల కోసం ఫోరెన్సిక్ నిపుణులు గాలిస్తున్నారు. గురువారం పలువురు మ ృతులు, క్షతగాత్రుల గుర్తింపుకార్డులు, సెల్‌ఫోన్లు, పర్సులు, ఇతర వస్తువులతోపాటు కాలిపోయిన కొన్ని మాంసం ముద్దలు, ఎముకల ముక్కలు మాత్రమే లభ్యమైనట్టు సమాచారం.

**ఆ పది మంది పరిస్థితి ఏమిటి?** ప్రమాద సమయంలో పరిశ్రమలో మొత్తం 143 మంది కార్మికులు, సిబ్బంది ఉండగా.. 60 మంది సురక్షితంగా బయటపడ్డారు. 35 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా, మరో 38 మంది మ ృతి చెందినట్టు చెబుతున్నారు. మిగతా 10మంది ఆచూకీ లభించలేదు. వారు ప్రమాదం జరిగిన సోమవారం ఉదయం విధుల్లోకి వెళ్లినట్లుగా కుటుంబసభ్యులు చెబుతున్నారు. కంపెనీ రికార్డుల్లోనూ వారు హాజరైనట్టు ఉంది. మార్చురీలో గుర్తించని మ ృతదేహాల సంఖ్య కంటే ఆచూకీ తెలియనివారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారు ఏమయ్యారన్నదానిపై అధికారుల వద్ద సమాధానం కరువైంది. తమ వారి ఆచూకీ చెప్పాలంటూ మార్చురీకి వస్తున్న ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలను వైద్య సిబ్బంది సేకరించి, డీఎన్ఏ పరీక్షలకు పంపిస్తున్నారు. అయి తే పలు సాంకేతిక కారణాలతో ఫలితాలు రావడంలో జాప్యం జరుగుతోందని చెబుతున్నారు.

**31 మ ృతదేహాల గుర్తింపు** అధికారులు గురువారం మరో 13 మ ృతదేహాలను గుర్తించారు. దీంతో గుర్తించిన మ ృతదేహాల సంఖ్య 31కి చేరింది. మరో 7 మ ృతదేహాలు పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రి మార్చురీలో ఉన్నాయి. గుర్తించిన మ ృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించి, రూ.లక్ష తక్షణ సహాయంగా అందించి, స్వస్థలాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరోవైపు గాయాలతో మియాపూర్ ప్రణమ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 18 మందిలో 11 మందిని గురువారం డిశ్చార్జి చేశారు. మిగతా ఏడుగురిలో ఐదుగురు ఐసీయూలో, ఇద్దరు జనరల్ వార్డులో చికిత్స పొందుతున్నారు.



**మీటింగ్ వల్లే మ ృతుల సంఖ్య పెరిగిందా?** ప్రమాద సమయంలో ప్లాంటు పైన ఉన్న క్వాలిటీ కంట్రోల్ విభాగంలో 25 మంది సిబ్బందితో నెలాఖరు సమీక్ష జరుగుతుండగా పేలుడు జరిగి భవనం కుప్పకూలడంతో వారంతా మంటల్లో చిక్కుకున్నట్టు తెలిసింది. ఇప్పటివరకు గుర్తించిన మ ృతదేహాల్లో క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందినవారే ఎక్కువగా ఉండటం దీనికి సాక్ష్యమని అంటున్నారు. కాగా, ప్రమాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ గురువారం ఘటనా స్థలాన్ని పరిశీలించింది. సుమారు మూడు గంటల పాటు పరిశ్రమలోని అన్ని విభాగాలను సందర్శించి, పలు నమూనాలను సేకరించింది. పరిశ్రమ అధికారులు, సిబ్బందిని ప్రశ్నించింది.

**అస్థికలు ఇచ్చినా వెళ్లిపోతాం..** సిగాచీ ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా జీ.సింగడం మండలం పాలకన్యం గ్రామానికి చెందిన కెమిస్ట్ వెంకటేశ్ (27) ఆచూకీ గల్లంతైంది. వెంకటేశ్ అస్థికలు ఇచ్చి నా, తీసుకెళ్లి అంతిమ సంస్కారాలు చేసుకుంటామని కుటుంబ సభ్యులు అధికారులను వేడుకుంటున్నారు. ప్రమాదం జరిగిన రోజు తీవ్రంగా గాయపడిన కార్మికుడు చోటేలాల్ (27)ను ఇస్నాపూర్ కాకతీయ ఆస్పత్రికి తరలించారు. ఆయన బెడ్‌పై చికిత్స తీసుకుంటున్న ద ృశ్యాలను కొందరు సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు కూడా. తర్వాత ఆయన పరిస్థితి విషమించడంతో అదే రోజున పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. కానీ ఆ తర్వాతి నుంచి చోటేలాల్ ఎక్కడున్నాడో తెలియదని ఆయన భార్య సంజూదేవి కన్నీళ్లు పెడుతున్నారు. మార్చురీలో తన భర్త మ ృతదేహం లేదని, ఒకవేళ చికిత్స పొందుతూ మ ృతి చెందితే సమాచారం ఉంటుందని కదా అని ఆమె ప్రశ్నిస్తున్నారు. పోలీసులు చోటేలాల్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లాకు చెందిన చోటేలాల్ భార్య, ఇద్దరు పిల్లలతో కలసి ఇస్నాపూర్‌లో నివాసం ఉంటున్నారు.

**9 మంది ఆచూకీ తెలియడం లేదు**

**సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య** తొమ్మిది మంది ఆచూకీ తెలియడం లేదని, వారి కోసం అన్వేషణ కొనసాగుతోందని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు మొత్తంగా 31 మంది కార్మికులను గుర్తించామని, మరో 7 మ ృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. అల్లుడికి తీవ్ర గాయాలు.. సొమ్మసిల్లిన మామకు రూ. లక్ష బిల్లు తీవ్రంగా గాయపడి పటాన్‌చెరులోని ధ ృవఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మూన్‌మూన్ చౌదరి అనే కార్మికుడిని చూసేందుకు ఆయన మామ బీరేంద్రచౌదరి బుధవారం బిహార్ నుంచి వచ్చారు. ఆస్పత్రిలో అల్లుడిని చూసి షాక్‌లో కుప్పకూలిపోయాడు. అదే ఆస్పత్రిలో బీరేందర్‌ను చేర్చి చికిత్సఅందించారు. ఒక్కరోజుకే రూ.లక్ష బిల్లువేసి, అందులో రూ.75వేలు వసూలు చేశారని, ఆపత్కాలంలో దోపిడీకి తెగబడ్డారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..




'ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..! ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ఊరిని చంపి పరిశ్రమను పెడతామంటే చూస్తూ ఊరుకునేది లేదు' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హెచ్చరించారు. గురువారం ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే... ఇప్పుడు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు జరపకుండానే భూములు కేటాయిస్తోంది. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమలు వద్దంటున్న రైతుల గోడును కూటమి ప్రభుత్వం వినడం లేదు. షిరిడీ సాయి సోలార్‌కు కేటాయించిన కరేడు గ్రామంలోని భూములపై ప్రభుత్వం వెనక్కు తగ్గాలి. రైతులది బతుకు పోరాటం. పచ్చటి పొలాల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. సోలార్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా కరేడు గ్రామ రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర? మద్దతు ప్రకటిస్తోంది. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూ సేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు' అని షర్మిల పేర్కొన్నారు.

## భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది. ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు 'అవసర ఆమోదం' (%ూశీీ%) లభించింది.

## కాంట్రాక్టు లెక్చరర్లకు సర్దుబాటు శిక్ష



పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్లకు సాంకేతిక విద్యాశాఖ అధికారులు 'పని సర్దుబాటు' పేరుతో వందల కిలోమీటర్ల దూరంలోని కాలేజీలకు పంపడం విమర్శలకు దారితీసింది. ఎక్కడో జోన్-4లో పనిచేస్తున్న వారిని దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరంలోని జోన్-1 పాలిటెక్నిక్‌లకు పంపుతూ ఆదేశాలు జారీచేశారు. ఇటీవల రెగ్యులర్ లెక్చరర్ల బదిలీల అనంతరం.. పని సర్దుబాటు చేసి 57 మంది కాంట్రాక్టు లెక్చరర్లను సుదూ ర ప్రాంతాలకు పంపారు. దీనిపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేరే దారిలేక వారిలో పలువురు కొత్త స్థానాల్లో రిపోర్ట్ చేసి, వెంటనే సెలవుపై వెళ్లిపోయారు. తమకు న్యాయం చేయాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సాంకేతిక విద్యాశాఖ ఇటీవల లెక్చరర్ల బదిలీ చేపట్టింది. ఆ తర్వాత జూన్ 24న ఆన్‌లైన్‌లో కాంట్రాక్టు లెక్చరర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి పని సర్దుబాటు చేసింది. కాగా, రెగ్యులర్ లెక్చరర్లనే జోన్ దాటి బదిలీ చేయ రు. కాం ట్రాక్టు లెక్చరర్లకు బదిలీలే ఉండవు. అయితే సర్దుబాటు పేరుతో ఇష్టమొచ్చినట్లు వారిని సుదూర ప్రాంతాలకు పంపడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**వెళ్లకపోతే ఉద్యోగం పోతుందని బెదిరింపులు!** కర్నూలు జిల్లాలో మెకానికల్ విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళా లెక్చరర్‌ను 885 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయనగరంలోని గుమ్మ లక్ష్మీపురం పాలిటెక్నిక్‌కు సర్దుబాటు చేశారు. తిరుపతి జిల్లా గూడూరులో పనిచేస్తున్న ఫిజిక్స్ లెక్చరర్‌ను దాదాపు 820 కిలోమీటర్ల దూరంలోని టెక్కలికి పంపారు. ఒంగోలులోని కెమిస్ట్రీ లెక్చరర్‌ను తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురానికి, నెల్లూరులోని ఓ ఫిజిక్స్ లెక్చరర్‌ను సుమారు 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న పార్వతీపురం మన్యంలోని సీతంపేటకు సర్దుబాటు చేశారు. మరో ఆటోమొబైల్ లెక్చరర్‌ను కర్నూలు నుంచి రాజమండ్రికి పంపించారు. ఇలా జోన్-3, 4కు చెందిన 57 మందిని జోన్-2, 3లకు సర్దుబాటు చేశారు. అందులోనూ 50 మందిని జోన్-1కు పంపారు. గతంలో రెగ్యులర్ లెక్చరర్లను జోన్లు దాటి బదిలీ చేయడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. అలాంటప్పుడు కేవలం కాంట్రాక్టుపై పనిచేస్తున్న తమను ఇన్ని వందల కిలోమీటర్లు ఎలా పంపుతారని కాంట్రాక్టు లెక్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులను కలిసే ప్రయత్నం చేయగా.. అవకాశం ఇవ్వడం లేదని, వెళ్లకపోతే ఉద్యోగం పోతుందని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ల

# పొంగుతున్న తుంగభద్ర

బళ్లారి, కర్నూలు జిల్లాల్లోని నదీతీర గ్రామాలు, మంత్రాలయంలో భక్తులను అప్రమత్తం చేసేందుకు ప్రమాద హెచ్చరిక జారీచేశారు. రెండు రోజుల్లో సుంకేసుల డ్యాంకు తుంగభద్ర వరద చేరే అవకాశం ఉందని, కేసీ కాలువకు నీటి విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇంజనీర్లు తెలిపారు. ఇక శ్రీశైలం జలాశయంలో క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. గరిష' నీటి మట్టం 885 అడుగులు, సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, గురువారం 875.80 అడుగులకు నీటిమట్టం చేరింది. 167.48 టీఎంసీలకు నిల్వ పెరిగింది. ఎగువన జూరాల నుంచి విడుదల చేస్తున్న 64,611 క్యూసెక్కుల వరద శ్రీశైలం చేరుతోంది. శ్రీశైలం డ్యాంకు భారీగా వరద వచ్చి చేరుతున్నందున తక్షణమే ప్రభుత్వం రాయలసీమ కాలువలకు సాగునీరు విడుదల చేయాలని సాగునీటి నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

**వాగుల నుంచి గోదావరికి..** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులు, ఏజెన్సీలోని కొండ వాగులు పొంగుతున్నాయి. వరద నీరు గోదావరిలో కలుస్తోంది. దీంతో గోదావరి నీటిమట్టం గడిచిన మూడు రోజుల్లో అనూహ్యంగా పెరిగింది. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు స్పిల్వేలోకి అదనంగా వస్తున్న 1,35,341 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేసినట్లు గురువారం జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. నీటిమట్టం పెరగడంతో దిగువ కాఫర్ డ్యాంకి మట్టి, రాతి తరలింపు వాహనాలు కోసం వేసిన రోడ్డు పూర్తిగా నీటమునిగింది.

## కుప్పంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అలాగే అవసరమైన సందరాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి. ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

## బనకచర్లపై రాహుల్ మౌనం కుట్రపూరితమే!

రావాల్సిన వాటాను చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి ధారాదత్తం చేస్తుంటే ఆపకుండా రాహుల్‌తోపాటు కాంగ్రెస్ అగ్రనాయకులు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 2014 పునర్విభజన చట్టం హామీల అమలుపై ప్రతిపక్షనేత హెూదాలో రాహుల్ కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటివరకు ప్రశ్నించలేదని కేటీఆర్ గుర్తుచేశారు.

## ప్రధాని మోదీకి ఘనా అత్యున్నత పురస్కారం

ఎస్. జైశంకర్ అన్నారు. ఘనాతో మన స్నేహానికి, సహకారానికి ఇది నిదర్శనమని ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఈ పురస్కారం ఇరు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు తనపై కొత్త బాధ్యతను పెంచిందని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మొదటగా ఘనా చేరుకున్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ పర్యటన సందరరేగా ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు మహామ మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. అనంతరం ఇరు దేశాలు తమ సంబంధాలను 'సమగ్ర భాగస్వామ్య' స్థాయికి పెంచుకుంటున్నట్లు ప్రకటించాయి. తన చారిత్రక పర్యటన భారత్-ఘనా సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఏపీ లిక్కర్ స్కాం..

వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీఎంఓ మాజీ కార్యదర్శి కె. ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష?మోహన్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ ఇద్దరు నిందితులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ధనుంజయ రెడ్డి, క ృష?మోహన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పును వెలువరించింది. కాగా, ఇదే కేసులో నిందితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి పీఏలుగా పనిచేసిన బాలాజీ, నవీన్‌లను సిట్ అధికారులు న్యాయస్థానం ముందు హాజరుపరచగా, వారికి న్యాయస్థానం 15 రోజుల రిమాండ్ విధించింది. ఇద్దరినీ గుంటూరు జిల్లా జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. సిట్ అధికారులు రెండు రోజుల క్రితం ఇండోర్ వెళ్లి బాలాజీ, నవీన్‌లను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేరు లిక్కర్ స్కామ్ కేసులో వెలుగులోకి వచ్చిన నాటి నుంచి ఆయనకు పీఏలుగా పనిచేసిన బాలాజీ, నవీన్‌లు రాష్ట్రం విడిచి పరారయ్యారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు వీరు సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఇండోర్‌లో తలదాచుకున్నారు.

## 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశక్తి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు 'విద్యాశక్తి' కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లతో ప్రత్యేక బోధన తరగతులు నిర్వహించేందుకు గతేడాది ఒప్పందం చేసుకుంది. 2024-25లో గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 5వేల పాఠశాలల్లో అమలుకు చర్యలు చేపట్టింది. ఇందులో 4,424 నాన్ రెసిడెన్షియల్, 576 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. రోజూ బడి ముగిసిన తర్వాత సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు జూమ్ ద్వారా ఆన్‌లైన్‌లో గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులు బోధిస్తారు. విద్యార్థుల సందేహాల నివ ృత్తికి వీలుగా భాషాపర ఇబ్బంది లేకుండా తెలుగు ప్రొఫెసర్లను మాత్రమే కేటాయించాలని ప్రభుత్వం కోరింది. కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం, యోగాపై కూడా తరగతులు నిర్వహిస్తారు. అలాగే 74 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఇటీవల విద్యాశక్తి ప్రారంభమైంది. ఎంపీసీ విద్యార్థులకు గణితం, సైన్స్, ఇతర గ్రూపుల విద్యార్థులకు ఇంగ్లిష్ బోధిస్తారు. ఈ కార్యక్రమం కో-ఆర్డినేటర్లుగా నియమితులైన వారికి పాఠశాల విద్యాశాఖ ఇటీవల విజయవాడలో శిక్షణ ఇచ్చింది. విద్యాశక్తితో పదో తరగతి ఫలితాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో కార్యక్రమ ఫలితం ఆధారంగా వచ్చే ఏడాది నుంచి పాఠశాలల సంఖ్యను పెంచనున్నారు.

## తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో భారీ అగ్నిప్రమాదం



తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గోవిందరాజస్వామి ఆలయ సమీపంలో ఈ రోజు వేకువజామున ఈ ప్రమాదం జరిగింది. ఆలయానికి దగ్గరలో ఉన్న రెండు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. మొదట ఒక దుకాణంలో మంటలు చెలరేగగా, ఆ తర్వాత అవి పక్క దుకాణానికి, ఆలయం ముందు వేసిన చలువ పందిళ్లకు వ్యాపించాయని చెబుతున్నారు. భారీగా మంటలు ఎగిసి పడుతుండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదం కారణంగా దుకాణాల్లోని ఇత్తడి సామాన్లు, బొమ్మలు కాలిపోయాయి. ఒక దుకాణంలో విద్యుత్ షాక్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ అగ్నిప్రమాదం కారణంగా ఎంత మేర ఆస్తి నష్టం వాటిల్లిందనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నందమూరి నగర్ కుందూ బ్రిడ్జి ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పండి.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ సిపిఎం పార్టీ డిమాండ్.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నందమూరి నగర్ పోయే దారిలో కుందూ నదిని పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు పుల్లా నరసింహులు, నందమూరి నగర్ సిపిఎం పార్టీ నాయకుడు చైన్ సింగ్, ఆ ఏరియా నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి నగర్ కుందూ నది బ్రిడ్జి దాదాపు అర్థ కిలోమీటర్ బ్రిడ్జి రెండు వరుసల వంతెన 2017 సంవత్సరంలో 7కోట్ల 33 లక్షలతో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికీ ఎనిమిది సంవత్సరాలు అవుతుంది ఈ బ్రిడ్జిని పట్టించుకునే నాధుడే లేడు,తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వాళ్లు పూర్తి చేయలేదు.అప్పటి ప్రతిపక్షంలో వున్నా టీడీపీ పార్టీ మేము ఆధికారంలోకి వొస్తే కచ్చితంగా పూర్తి చేస్తాం అని నొక్కి చెప్పారు, కూటమి ప్రభుత్వం ఆధికారంలోకి వొచ్చి సంవత్సరామ్ పూర్తి చేసుకున్న ఇప్పటికీ నందమూరి నగర్ వైఎస్ఆర్ నగర్ లో అనేక కార్యక్రమాలకు మంత్రి, మంత్రి కొడుకు 20 సార్లు తిరిగారు, మళ్ళీ వారికి కుందు బ్రిడ్జి సమస్య కనబడుతుందో కనపడలేదో అర్థం కావడం లేదు. ఈ యొక్క బ్రిడ్జి మీద వందల ఆటోలు వేల మంది జనాభా రోజువారి పనుల నిమిత్తం నంద్యాలకు వస్తున్నారు. ఇప్పుడు వర్షాకాలం వచ్చిందంటే కుందు కాలువ పూర్తిగా నిండుతుంది ఆ సమయంలో ప్రజలు పోలూరు మీద నుండి ఆటోనగర్ మీద నంద్యాల కు రావాల్సి వస్తుంది. ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది, టిట్కో ఇల్లు ఓపెన్ అయితే ఇంకా జనాభా పెరిగే అవకాశం ఉంది. పాత బ్రిడ్జి కూడా ఎప్పుడు కులుతాదో అర్థం కాని పరిస్థితి కనపడుతుంది. ఇప్పటికీ కుంద బ్రిడ్జి పూర్తికాక నందమూరి నగర్ రోడ్డు గుంతలు పడి జనాలు తిరగలేని పరిస్థితి కనపడుతుంది. అనేకమంది కింద పడతా ఉన్నారు. కాబట్టి వెంటనే నందమూరి నగర్ కుందుపైన బ్రిడ్జిని పూర్తి చేసి మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాబు వలి జాకీర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం నందు అందుబాటులో రైతులకు ఎరువులు



**దొర్నిపాడు జూలై 3 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు సహకార సంఘం నందు రైతులకు అవసరమైన డి,ఏ,పి యూరియా ఎరువులుఅందుబాటులో ఉన్నాయని సీఈవో సిద్ధి సురేంద్ర తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొరకు15 టన్నులయూరియా15టన్నులడి,ఏ పిఎరువులను రైతుల కొరకు సిద్ధంగా ఉంచామనిఉంచామని ఆయన తెలిపారుడి ,ఏ, పి,బస్తా ధర 1350రూపాయలు అదేవిధంగా యూరియా బస్తాధర 260 రూపాయలు అన్నారు, రైతులకు అవసరమైన నాణ్యమైన విలువలను అందిస్తామని ఆయన తెలిపారు ప్రతి రైతు ఎరువుల దుకాణాలలో అధిక ధరలు వెచ్చించికొనుగోలు చేయకుండా సహకార సంఘంలో రైతుల కొరకు అందించే ఎరువులను తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# సిఆర్పిలం అంతా ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నాం

# ఒక్కరి కోసం పోరాటం కాదు

**-అధికారుల మాట తీరు మారాలి**

**- వేధింపులు ఆపాలి. సి.ఓ లక్ష్మీ కుమారి పై చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ):సిఆర్పిలమంతా కలిసి ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నామని ఏ ఒక్కరి పైన దాడి జరిగిందనో వేధింపులకు గురయ్యారని కాదు పోరాటం ఇలాంటి ఘటనలు మరొక్క సిఆర్పి పై జరగకూడదని ఐక్యంగా కలిసి పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అందుకే సిఆర్పిలమంతా కలిసి పనులను నిలిపివేసి గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్డుపైకి వచ్చి పోరాటాన్ని చేస్తున్నామని ప్రజలు గమనించాలని మద్దతుగా నిలబడాలని,సిఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి.ఓ. లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని అధికారుల,రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి లతోపాటు సిఆర్పీలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర?, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 100 మంది సిఆర్పిలు పాల్గొనడం జరిగింది అనంతరం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి,యూనియన్ నాయకురాలు ప్రసన్నకుమారి లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ.లక్ష్మి కుమారి 30వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే సిఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మీ కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని, మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందర్భంలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగింది. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరుతున్న గత 15 రోజుల నుండి సీఎం శోభ గారు పిడి గారు ఎలాంటి చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అంతకుముందే మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ గారికి. తెలిపిన ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదని రెండు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని లేకుంటే విజయవాడలో మెప్మా ఎం.డి. గారిని కలిసి సమస్యను విన్నవించేందుకు వెళతామని అన్నారు. మెప్ప అర్పిల సమస్య పరిష్కారమయేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు.

## సంత జూటూరు లింగాపురం లలో భూముల వేలం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 3 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు లింగాపురం గ్రామాలలో ని దేవాలయ భూములకు సంబంధించి గురువారం వేలం పాటలను నిర్వహించారు. ఒక ఏడాది కౌలు నిమిత్తం గాను భూములకు వేలం పాటలను నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు. సంత జుటూరు గ్రామంలోని చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవాలయ భూములకు సంబంధించి 46.96 ఎకరాల దేవాలయ భూములు ఉన్నాయని తెలిపారు. గ్రామంలో వేలం పాటలు నిర్వహించగా గత సంవత్సరం ఆరు లక్షల 60 వేల రూపాయల వరకు వేలంపాట జరిగిందని ఈ సంవత్సరం 7 లక్షల 70 వేల రూపాయల వరకు వేలం పాటలు జరిగితే లక్ష పదివేల రూపాయల ఆదాయం లభించింది. లింగాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవస్థానం కు సంబంధించి 3.04 ఎకరాలు ఉండగా గత సంవత్సరం 12 వేల రూపాయలకు వేలం పాట జరిగింది. ఈ సంవత్సరం 13 వేల రూపాయల వరకు వేలంపాట జరుగగా వెయ్యి రూపాయల ఆదాయం దేవస్థానానికి లభించింది. బహిరంగ భూముల వేలం కార్యక్రమంలో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి దేవస్థానం ఈవో నాగప్రసాద్ బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ పోలీస్ సిబ్బంది దేవదాయ సిబ్బంది నాగరాజు గ్రామ పెద్దలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**-సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో : రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**పల్లె వెలుగు నంద్యాల** :నంద్యాల టౌన్ 40 వార్డు చిన్న ఆస్పత్రి వీధులలో 40 వార్డు టిడిపి ఇంచార్జ్ మరియు నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు మునియర్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపరిపాలన తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు వార్డు నాయకులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు.. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకొని మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైంది. ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు . తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. “ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే” కూటమి లక్ష్యం,అని ఆయన అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటిచెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇంట్లో అర్హత కలిగిన పిల్లలు ఎంతమంది ఉన్నా అంతమందికి , ఒక్కరికి 15 వేల రూపాయలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందన్నారు . పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభించడం, నెలవారీ పింఛన్‌ను రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకం కూడా అందించామన్నారు . అలాగే కొద్దిరోజులలో అన్నదాత సుఖీభవ కింద రైతులుగా అండగా నిలవడం , ఆగస్టు నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించామన్నారు.ఈ కార్యక్రమంలో 40 వార్డు టిడిపి నాయకులు పటాన్ జాకీర్ , మునిగారు నవాజ్ , అబ్బాస్ , దర్గా జాఫర్ , దర్గా జాహిద్ , పటాన్ హర్షద్ అలీ ఖాన్ , మాలి భాష , రవి , ఇమ్రాన్ , అడ్డగాల వెంకటేశ్వర్లు మరియు ప్రజలు , క్లస్టర్ ,యూనిట్, బూత్ .. ఇంచార్జ్ లు , కే.ఎస్.ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## సజ్జలతో భేటీ అయిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి

**నందికొట్కూరు. జూలై 03 . (పల్లె వెలుగు ):-** వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృషా?రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి కలిశారు.సజ్జలను కలసి పలు అంశాలపై చర్చించారు. నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి.



## ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ అయితేనేచేఅంగన్వాడి సరుకులు



**దొర్నిపాడు జులై 3 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రం ఉపాధ్యాయులు వారి ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ చేసుకుంటేనే ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులువస్తాయని అంగన్వాడి ఐ,సి,డి,ఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మన్నారు, ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గర్భవతులు బాలింతలుఆరు నెలల నుండి మూడుసంవత్సరముల పిల్లలకు ప్రభుత్వం అందించే టేక్ హెూమ్ నిత్యవసర సరుకులు పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డుకు సెల్ నెంబర్ లింక్ అయ్యిఓటిపి ద్వారా ఈ కే,వై,సీ, ఫేస్ క్యాప్షన్స్ సరిపోతేనేసరుకులు ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని కేంద్రం నిర్వాహకులు ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు

## అలాంటి మహిళలే వీడి టార్గెట్!

ఖాకీ దుస్తుల మాటున ఓ కామాంధుడు సాగించిన అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసునని నమ్మించి, వితంతువులు, ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకుని వారిని శారీరకంగా, ఆర్థికంగా మోసం చేస్తున్న ఓ నకిలీ పోలీసు బాగోతం ఉత్తరప్రదేశ్‌లో బట్టబయలైంది. పేరు మార్చుకుని, పోలీసు యూనిఫాం ధరించి మూడేళ్లుగా సాగిస్తున్న ఈ ఘరానా మోసంలో దాదాపు 20 మంది మహిళలు చిక్కుకోగా, వారిలో 10 మందిని లైంగికంగా వాడుకున్నట్టు పోలీసుల విచారణలో తేలడం తీవ్ర కలకలం రేపుతోంది.

**అసలు పేరు నౌషద్.. నకిలీ పేరు రాహుల్!** పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితుడి అసలు పేరు నౌషద్ త్యాగి. ఇతడు తన పేరును రాహుల్ త్యాగిగా మార్చుకుని ఈ నేరాలకు పాల్పడ్డాడు. సమాజంలో పోలీసులకు ఉండే గౌరవాన్ని ఆసరాగా చేసుకుని, నకిలీ యూనిఫాం, ఐడీ కార్డులతో అమాయక మహిళలను బురిడీ కొట్టించడం ఇతడి నైజం. ముఖ్యంగా భర్తను కోల్పోయిన వితంతువులు, భర్తలకు దూరంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలనే లక్ష్యంగా చేసుకునేవాడు. వారికి మాయమాటలు చెప్పి, పెళ్లి పేరుతో నమ్మించి, వారి జీవితాలతో చెలగాటమాడాడు.

# ఎం ఓ యు ప్రకారం వేతనాలు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్న ఎస్ ఓ కేజీ రెడ్డి నీ వెంటనే విధుల్లో నుంచి తీసివేయాలి, సీఐటీయూ

**పల్లె వెలుగు నంద్యాల** :ఎం ఓ యు ప్రకారం వేతనాలు అడుగుతుంటే ఎస్ ఓ కేజీ రెడ్డి బెదిరింపులకు పాల్పడడం హేమమైన చర్య అని సిఐటియు జిల్లా సెక్రెటరీ బి బాల వెంకట్ జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సెక్యూరిటీ యూనియన్ నాయకులు నాగన్న చెన్నయ్య లో మాట్లాడుతూ ఎస్ ఓ గారు మీకు చిత్తశుద్ధి ఉంటే ఎంవోయూ ప్రకారం వేతనాలు ఇచ్చేటట్లు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తీసుకురావాలని అలా చేయకుండా సెక్యూరిటీ గార్డులను బెదిరింపుల కు పాల్పడడం మిమ్మల్ని ఉద్యోగాలనుంచి తీసేస్తామని చెప్పడం మహిళా సెక్యూరిటీ వలగర్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఎందుకు టైమింగ్ మార్చావు అని అడిగితే ఆసుపత్రి సూపర్డెంట్ చెప్పారని అపద్దాపు మాటలు చెబుతూ ఒకరి మధ్య ఒకరికి లేనిపోని తగాదాలు స ృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేయటం నీకు తగదు అని వారు హెచ్చరించారు నీకు చేతనైతే ఎం ఓ యు ప్రకారం కాంట్రాక్టర్లతో మాట్లాడి ఎంఓయూ లో పొందుపరిచిన బెనిఫిట్స్ కార్మికులకు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన ఉద ృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ యూనియన్ నాయకులు నరేష్ యాదవ్, జయరాజు శ్రీను వినోద్ కె పి చెన్నయ్య పద్మావతి లక్ష్మి హైమావతి తోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.




# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలోను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడియస్ యు ఆధ్వర్యంలో నిరసన

## జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ కు వినతి

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూలై 3** ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ సావిత్రి, కడప మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగిరెడ్డిలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం పిడియస్ యు ఆధ్వర్యంలోజిల్లా విద్యాశాఖధికారి డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ శంషుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందరరేగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రి, కడప ఎంఈఓ గంగిరెడ్డిలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారిపోయారని అందుకే ప్రొద్దుటూరు పట్టణం కడప నగరంలో ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయినప్పటికీ అనధికారికంగా అనుమతులు మంజూరు చేస్తూ ప్రతినెల మామూలు తీసుకుంటున్నారని, కొత్తగా కార్పొరేట్,ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల అనుమతి విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస సౌకర్యాలు లేకుండా యాజమాన్యాల దగ్గర లక్షల రూపాయలు తీసుకొని వాళ్లకు మంజూరు చేశారన్నారు, మరో వైపు ఫీజుల దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఏ రోజు కూడా ఆకస్మిక తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు.ఏదైనా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల విషయంలో ఎంఈఓలకు ఫిర్యాదు చేస్తే వారికి అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలుపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం వాళ్లు క ృషి చేయడం లేదని అందుకు నిదర్శనమే ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో లక్షలాది రూపాయలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా

ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించాల్సిన స్థానాల కంటే అధికంగా కేటాయించడం వల్ల జనరల్ కేటగిరి లో ఉన్న ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు.పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు ఈ అంశాలన్నీ విచారణ జరిపి ప్రొద్దుటూరు, కడప ఎంఈఓ సావిత్రి,గంగిరెడ్డిలను సస్పెండ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకుడు మహేష్,పిడియస్ యు నగర నాయకులు కార్తీక్,యశ్వంత్, జోసెఫ్ ఆకాష్ కుమార్, అబూబకర్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.




# సుపరిపాలనలో తొలి అడుగు

### టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్



**నందవరం పల్లె వెలుగు జూలై 3** నందవరం మండలం ముగతి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గుగిరి నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్ ఇంటింటికి తిరిగి ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, పలు సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,నరసన్న, శ్రీను, మాజీ ఉపసర్పంచ్ తయన్న, నరసింహులు, మాజీ సర్పంచ్ బాలరాజు, ప్రసాద్, కౌలుట్లయ్య, కాడబూరి, సుభాష్, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగ సందర్భంగా పీర్లకు ప్రత్యేక సధింపులు చెల్లించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### డీలర్ ఎజాస్ బ్రదర్స్ ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న మంత్రి ...

**రాయచోటి పల్లె వెలుగు జులై 03** రాయచోటి పట్టణం మాసాపేట లక్ష్మీ హాల్ దగ్గర య అల్లాహ్ య అలీ ఫాతిమా హుస్సేన్ వారి ఆధ్వర్యంలో జరిగే మొహర్రం పండుగ సందరరేగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, చదివింపులు చదివించారు ... ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ బజార్ లో గల డీలర్ ఎజాస్ బ్రదర్స్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు....



# పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 3** ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. , హాలహర్వి మండలంలోని బాపురం, గూళ్యం గ్రామాలలో " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%ƒ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %ూ% కళ్యాణ్, %ఖ% కిరణ్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే అభివ ృద్ధి సాధ్యం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 3 :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ వన్నూరు రామలింగారెడ్డి అన్నారు. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామంలో శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ పరిపాలనలో గ్రామాలు అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయించి రోడ్లు వేయించడం జరిగిందని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి నెల వ ృద్ధులకు 4000 రూపాయల పెన్షన్లను అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందజేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ సందరరేగా చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ, గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ముమ్మడి క ృషా?రెడ్డి, పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య, మదన భూపాల్, సుబ్బ లక్ష్మయ్య, యూనిట్ ఇన్చార్జి పాపయ్య, బూత్ ఇంచార్జి మద్దిలేటి, మలి చంద్ర, సుబ్బరాయుడు, రాజేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# తరగతులు నిర్వహించకున్న బి.ఎడ్, లా పరీక్షలా...!!!

## వైవియు పరిధి లో జరిగే బి. ఎడ్, లా పరీక్షలను హై పవర్ కమిటీ తో పర్యవేక్షణ అనడం వైవియు అధికారులకే సాధ్యం....

## ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

**కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూలై 3** యోగివేమన విశ్వవిధ్యాలయం పరిధిలో తరగతులు నిర్వహణ లేకుండానే, ప్రస్తుతం జరిగే బి.ఎడ్, లా పరీక్షలను బాగా నిర్వహిస్తున్నామని వైవియు రిజిస్ట్రార్ పద్మా గారు, అధికారులు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షణ చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. గురువారం ఆర్ ఎస్ ఎఫ్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ వైవియు పరిధి లోని బి. ఎడ్, లా కళాశాలలు ఏ ఒక్కటి కూడా అధ్యాపకులు లేకుండా, లైబ్రరీ లు లేకుండా, బి. ఎడ్ ల్యాబ్ లు, తరగతి గదులు లేకుండా, అసలు కొన్ని బి. ఎడ్ కళాశాలకు అయితే బిల్డింగ్ లు కూడా వుండవు, ఇక కొన్ని కళాశాలలైతే యూనివర్సిటీ రికార్డు ల్లో మాత్రమే బి. ఎడ్ కళాశాల పేర్లు ఉంటాయి, కనీసం కాలేజీ ల పేర్లు గల బోర్డులు కూడా ఉండవన్నారు....కానీ ఆయా బి. ఎడ్ కళాశాలలు ఏదొక రూముల్లో రికార్డులు పెట్టుకొని, అడ్మిషన్స్ సమయంలో విద్యార్థుల సర్టిఫికెట్స్ పెట్టుకొని వారితో భారీ ఫీజులు వసూల్ చేసుకొని పరీక్షల సమయంలో మాత్రమే వైవియు అధికారులతో మిలాకత్ అయ్యి హాల్ టికెట్స్ జారీ చేసుకొని విద్యార్థులకు పరీక్షలను అనుమతిస్తున్నారు... అదే విధంగా బసవతారక లా కళాశాల, బసిరెడ్డి లా కళాశాలలలో కూడా అధ్యాపకులు వుండరు, తరగతులు నిర్వహించరు, కానీ అడ్మిషన్స సమయం లో లా విధార్థులతో భారీగా ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు.. ఇవన్నీ వైవియు అధికారులకు కనపడవా అని వారు ప్రశ్నించారు.. తరగతులే నిర్వహించని కళాశాల విద్యార్థులను ఎలా పరీక్షలకు అనుమతిస్తారు, ఇంకా దారుణ?ంగా పరీక్షలను వర్సిటీ రిజిస్ట్రార్ పద్మ గారు కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ క ృషా?రావు గారు దగ్గరుండి ఎలా నిర్వహిస్తారాని ప్రశ్నించారు... వీటి పై ఆర్ ఎస్ ఎఫ్ ఆందోళన చేస్తున్నట్లు ప్రకటించారు.....ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ నాయకులు సిద్ధిక్, సల్మాన్, సాయి, శివ పాల్గొన్నారు




# కడప నగరంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్( పిఎస్ ఎఫ్ ) డిమాండ్



**కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూలై 3** కడప నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కడప నగరంలో కార్పొరేట్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు 14 బ్రాంచ్లు కలవు వాటిలో రాజీవ్ పార్క్ బ్రాంచ్ ప్రకాష్ నగర్ బ్రాంచ్ నెహ్రూ పార్క్ బ్రాంచ్ చించోకు బ్రాంచ్ బిల్డ్అప్ సర్కిల్ బ్రాంచ్ వంటి అనేక బ్రాంచులకు క్రీడా మైదానాలు కానీ పార్కింగ్ ప్లేస్ గాని,బస్ ఫీజు , యూనిఫామ్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బుక్స్ ఫీజు నా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ఉన్నారు .విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ లకు పాల్పడుతున్నారు అన్నారు.విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. ఆర్.టి.ఈ విద్యాహక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన వర్గం విద్యార్థులకు చెందవలసిన 25% ఉచిత సీట్లు కల్పించకుండా చేస్తున్న విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా వారు కడప జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు చుత్తులుగా మారి జూన్ అకాడమిక్ ఇయర్ మొదలయ్యి దాదాపు నెల అవుతున్నా కూడా ఇంతవరకు ఒక్క స్కూల్ కూడా విజిట్ చేసిన దాఖలాలు లేవు గాని ఇటు ఎంఈఓ గారు గానీ అటువైపు తొంగి చూడకుండా వాళ్లు ఇచ్చే మామూలుగా అలవాటు పడి ఎక్కడ గాని తనిఖీ చేసిన దాఖలు లేవు. అలాగే రిమ్స్ బైపాస్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య రెసిడెన్షియల్ బ్రాంతులకు సంబంధించి హాస్టళ్లకు పర్మిషన్లు తీసుకోకుండా విద్యార్థుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తూ వారి యొక్క రక్త మాంసాలను పిండి పీడిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందరరేగా మేము డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర యాన్యువల్ ఫీజ్ అడ్మిషన్ ఫీజు బుక్స్ పీస్ వంటి అనేక రకాల ఫీజులు పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోలేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఎస్వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓవయ్య తదితరులు పాల్గొన్నారు

## భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది. ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలు

# దొంగతనాలు రికవరీ చేసినందుకు ఎస్పీ చేతుల మీద అవార్డు అందుకున్న ఎం గోపాల్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 3** కర్నూలు జిల్లాలో పత్తికొండ పోలిస్ స్టేషన్ దొంగతనాల రికవరీ చేసినందుకు కర్నూలు పోలీసు సూపరింటెండెంట్ చేతుల మీదగా అవార్డు అందుకున్నాడు కానిస్టేబుల్ ఎం..గోపాలక ృష?. ఈ కార్యక్రమంలో పోలీసు బ ృందం పాల్గొన్నారు

# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతృప్తి







**జగన్ పాలనతో నష్టపోయిన ప్రజలు**
**చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం**
**ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించాం,,**
**రైతులకు నాణ్యమైన యూరియా అందిస్తాం**
**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి**

ఎమ్మిగనూర్ పల్లె వెలుగు జులై 3 కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలతో రాష్ట్ర ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, భావితరాల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 19వ వార్డు ఇంద్ర నగర్ లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని, ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా పట్టణానికి 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసైటీల ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, పార్టీ కౌన్సిలర్లు, ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నడిపి షేక్ సాబ్ కి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగ జిల్లా కార్యవర్గ సభ్యులు





నందవరం పల్లె వెలుగు జూలై 3 నందవరం మండల వైస్ ఎంపీపీ కనకవీడు గ్రామ నడిపి షేక్ సాబ్ ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మైనారిటీ విభాగం కార్యవర్గ సభ్యులుగా పార్టీ అధిషా'నం నియమించింది. ఈ నియామకం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మార్గదర్శకత్వంలో, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సహకారంతో జరిగింది. ఈ సందరరేగాషేక్ సాబ్ మాట్లాడుతూ "నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధిషా'నానికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కి, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కి, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు అప్పగించిన ఈ బాధ్యతను నిజాయితీగా, సమర్పణభావంతో నిర్వర్తిస్తూ, పార్టీ పరిపాలన విధానాలను ప్రజల్లోకి చేర్చేందుకు కృషి చేస్తాను" అని అన్నారు.

## యాగంటి ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న బీసీ ఇందిరమ్మ





బనగానపల్లె జులై 3 నంది పత్రిక రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ యాగంటి ఉమామహేశ్వర స్వామి దర్శనార్థం యాగంటి క్షేత్రానికి వచ్చారు ఆలయ కార్య నిర్వహణ అధికారి అర్చకులు ఆలయ మర్యాదలతోఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమము నందు ఆలయ ఈఓ డి.పాండురంగా రెడ్డి, మౌళీశ్వర రెడ్డి, భరతుడు, శంకేశ్వర రెడ్డి,మల్లేష్ రెడ్డి, రామశేఖర్, తదితరులు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 5 వ తేదీన బనగానపల్లెలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం



**-మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం**
**ఈ బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

బనగానపల్లె. జూలై 03 .పల్లె వెలుగు ):పర్యావరణ పరిరక్షణలో భాగంగా బనగానపల్లె నియోజకవర్గం ఆసాంతం పచ్చదనం %--% పరిశుభ్రతతో కూడిన వాతావరణ కోసం చేపట్టిన మొక్కలు నాటే (ప్లాంటేషన్) బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లె ప్రజలకు పిలుపునిచ్చారు.. బనగానపల్లె నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపాలనే సదుద్దేశ్యంతో ఈ నెల 5 వ తేదీన గౌరవ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సొంత నిధులతో ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.. ఈ సందరరేగా బనగానపల్లె మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణలో భాగంగా నిర్వహించే ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, యువకులు సామూహికంగా పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కల్పంచాలని మంత్రి అధికారులకు సూచించారు.. తన పుట్టినరోజు సందర్భంగా, సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, సామాజికవేత్తలు, అన్ని వర్గాల వారు పాల్గొని



పెద్ద ఎత్తున పచ్చదనంపై అవగాహన కల్పించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల, కళాశాల ప్రాంగణాల్లో సైతం పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.. ఈ సందరరేగా మొక్కలు నాటే గుంతలను పరిశీలించిన మంత్రి.. పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో, డీఈవో, ఎంఈవో, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 3 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన ప్రాత కోట చెన్నయ్య అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. పాతకోట చెన్నయ్య అనే యువకుడు మద్యానికి బానిసయ్యాడని దీని కారణంగా కడుపునొప్పి రావడంతో తీవ్రంగా బాధపడేవాడని ఎస్ఐ తెలిపారు. కడుపునొప్పి తాళ లేక చెన్నయ్య తెల్లవారుజామున తన ఇంట్లో ఫ్యాను గురివేసుకొని మృతి చెందాడని తెలిపారు. కూతురి భార్య అంకమ్మ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# కర్నూలు రైల్వే స్టేషన్ , రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు





**ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.... అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష? ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ లు కర్నూలు పోలీసులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా కర్నూలు రైల్వేస్టేషన్ లో మీడియాతో మాట్లాడారు.కర్నూలు పోలీసులు , ఈగల్ టీ%శీ% , స్పెషల్ పార్టీ పోలీసులు , డాగ్స్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు



కర్నూలు రైల్వేస్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. కరా?టక రాష్ట్రం నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రం కు కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంతపూర్ %శీ% యోగి నగరి రిషికేష్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 06597 ) జనరల్ బోగి నుండి ఎసి బోగిలను అన్నింటిని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటివి లభ్యం కాలేదన్నారు .రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కు ఒక ట్రైన్ ను కేటాయించి తనిఖీలు చేయాలని ఆదేశాలున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్త పదార్థాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ఏర్పాటు చేశారని, ఈ నెంబర్‌కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం కర్నూల్ రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయంలో డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మరియు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని..**



మహానంది, పల్లె వెలుగు ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడం జరిగిందన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించి, ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల మౌళిశ్వర్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జి రాముడు గౌడ్, బూతు కన్వీనర్లు వంగల లక్ష్మిరెడ్డి, బుడ్డా రెడ్డి ప్రభాకర్ రెడ్డి, బుడ్డా రెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## యాపిల్, మైక్రోసాఫ్ట్ లను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టించిన ఎన్విడియా

టెక్నాలజీ ప్రపంచంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆధిపత్యానికి తెరపడింది. సింహాసనం చేతులు మారింది. స్మార్ట్‌ఫోన్లతో ప్రపంచాన్ని శాసించిన యాపిల్, సాఫ్ట్‌వేర్‌తో సామ్రాజ్యాన్ని ఏలిన మైక్రోసాఫ్ట్‌లను వెనక్కి నెట్టి, ఓ చిప్ తయారీ కంపెనీ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విప్లవానికి ఊపిరిగా నిలుస్తున్న ఎన్విడియా (%చీఙఱ్గఱుఖ%), ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించి చరిత్ర సృష్టించింది.

**అగ్రస్థానానికి అప్రతిహత పరుగు** మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఎన్విడియా షేరు విలువ 3.5 శాతం మేర పెరిగి 135.58 డాలర్లకు చేరడంతో, కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ అక్షరాలా 3.34 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఈ అదుతేమైన వృద్ధితో, 3.32 ట్రిలియన్ డాలర్ల విలువతో ఉన్న మైక్రోసాఫ్ట్‌ను, 3.29 ట్రిలియన్ డాలర్ల విలువతో ఉన్న యాపిల్‌ను అధిగమించి అగ్రపీఠాన్ని అధిరోహించింది. కేవలం నెల రోజుల క్రితమే యాపిల్‌ను దాటి రెండో స్థానానికి చేరిన ఎన్విడియా, ఇంత తక్కువ సమయంలో మైక్రోసాఫ్ట్‌ను కూడా దాటేయడం దాని అనూహ్యమైన వేగానికి నిదర్శనం.

**ఏఐ విప్లవానికి వెన్నెముక** ఎన్విడియా ఈ అసాధారణ విజయం వెనుక ఉన్న ఏకైక శక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. చాట్‌జీపీటీ (%జష్ట్రఖ్‌ీూ%) వంటి జనరేటివ్ ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వాలన్నా, వాటిని నడపాలన్నా ఎన్విడియా తయారుచేసే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ (%ీూఖ%లు) అత్యంత కీలకం. ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి ప్రపంచంలోని ప్రతీ టెక్ దిగ్గజం తమ ఏఐ ఆధిపత్యం కోసం ఎన్విడియా చిప్‌ల కోసం పోటీ పడుతున్నాయి. దీంతో ఈ చిప్‌లకు ఎన్నడూ లేనంత డిమాండ్ ఏర్పడి, కంపెనీ ఆదాయం, లాభాలు, షేరు విలువ రాకెట్ వేగంతో దూసుకుపోయాయి. కొన్ని దేశాల కన్నా పెద్దది! ఎన్విడియా మార్కెట్ విలువ ఎంత భారీ స్థాయికి చేరిందంటే,

## రుద్రవరం నూతన ఎస్ఐ ని ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు.



రుద్రవరం.పల్లె వెలుగు: మండలంలోని ఆర్.కొత్తూరు, బి. నాగిరెడ్డిపల్లె. వెలగలపల్లి గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు నూతన ఎస్సై మహమ్మద్ రఫీ ని గురువారం శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు . ఈ సందరరేగా కొండమాయపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ బండారు బాలరాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సైకి హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ తరపున సంపూర? మద్దతును ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బి .నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మజ్జిగ వేణుగోపాల్, భూమా బాస్కర్ రెడ్డి, మజ్జిగ నాగ లింగమయ్య, మజ్జిగ లింగమయ్య, వెలగలపల్లె గ్రామానికి చెందిన కన్నెబోయిన రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో సుపరిపాలన తొలి అడుగు





## రెండవ రోజు పట్టణంలోని ఒకటో వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.

**ఆదోని పల్లె వెలుగు జులై 3** అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీ ముందడుగు రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా మూడు కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు.ఇప్పటికే రాబోవు నాలుగేళ్ళలో అభివృద్ధి ఏ విధంగా చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు.ప్రజలు కూటమి పార్టీపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని కూటమి నాయకులకు సూచించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని అన్నారు.సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని,ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటు,2014-19 సంవత్సర సమయంలో మంచి పరిపాలన అందించామని తెలిపారు.ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం 2024 ఎన్నికల్లో ప్రజలు సరైన సమయంలో సరైన నిర?యం తీసుకుని కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసారని అన్నారు.దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తూ, పునర్నిర్మాణమే లక్ష్యంగా అడుగులు ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని,ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాలని గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పార్వతి,కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గుడిసె కృష?మ్మ,రామస్వామి యువ నాయకులు భూపాల్ చౌదరి మారుతి నాయుడు,శ్రీకాంత్ రెడ్డి,వాల్మీకి వెంకటేష్,వాల్మీకి బాబునాయుడు,శ్రీరాములు, గోపాల్ రెడ్డి,ఫకృద్దీన్, అయ్యన్న,మారుతి రావు,మరియు తెలుగుదేశం పార్టీ బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

# ఎస్సై మహమ్మద్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకుడు. సవరం నాగ ముని.



**రుద్రవరం.పల్లె వెలుగు:** రుద్రవరం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీ ని రుద్రవరం మండలం హరి నగరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సవరం నాగముని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హరినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సవరం నాగ ముని పోలీస్ స్టేషన్ కి వెళ్లి శాలువా పూలమాలతో ఎస్సై మహమ్మద్ రఫీ ని సన్మానించారు. ఈ సందరరేగా వైసీపీ నాయకుడు సవరం నాగ ముని మాట్లాడుతూ పోలీస్ శాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.

# సుపరిపాలన సూపర్ సక్సెస్

## - టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల పల్లె వెలుగు జులై 3** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం విజయవంతమైందని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని శ్రీరాములు గుడి తదితర ప్రాంతాలలో గురువారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ఇంటింటికి వివరించారు. సందరరేగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నిజంగా ఏడాదిలోపే మంచి ప్రభుత్వం అనిపించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ముందు మరిన్ని పథకాలను అమలు చేసి ముందుకెళ్తామని ఆయన వెల్లడించారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

# ఎరువుల దుకాణంలో పై మెరుపు దాడులు





## పెద్ద తుంబలం గ్రామంలో నబి ట్రేడర్స్ పై వ్యవసాయ అధికారులు దాడులు. అక్రమంగా నిలువ ఉంచిన కరా?టక ఎరువు బస్తాలను సీజ్ చేసిన అధికారులు.

**ఆదోని పల్లె వెలుగు జూలై 3** ఆదోని మండలంలోని పెద్ద తుంబలం గ్రామంలో రవాణా మరియు నిల్వపై అందిన విశ్వసనీయ సమాచారాన్ని అనుసరించి,పెద్దతుంబలము గ్రామంలో గల నబి ట్రేడర్స్ వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించబడినది. తనిఖీ సందరరేగా, ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా, కరా?టక రాష్ట్రం నుండి అక్రమంగా తీసుకొచ్చిన దాదాపు 76 బస్తాలు (ప్రతి బస్తా 50 కిలోలు) గల డి ఏ పి ఎరువు స్టాక్ స్థానిక దుకాణంలో ఉన్నట్టు గుర్తించబడినది. ఈ మొత్తం స్టాక్ విలువ సుమారుగా రూ.1,02,600/- కాగా,ఇది నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచినట్టు తేలినది. ఈ నేపథ్యంలో,సంబంధిత స్టాక్‌ను అమ్మకాలు చేయకుండా నిలిపివేయడం,మరియు నాణ్యత పరీక్ష నిమిత్తం నమూనాలు సేకరించి,వాటిని పరీక్ష ప్రయోగశాలకు పంపించడం జరిగింది. పరీక్షా ఫలితాలపై ఆధారపడి, దుకాణ యజమానులపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ తనిఖీ ఎఫ్ సి ఓ-1985 నిబంధనల ప్రకారం, వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టిన చర్యలలో భాగంగా నిర్వహించబడినది.



# 6న వేంపల్లెలో మెగా జాబ్ మేళా



**పులివెందుల పల్లె వెలుగు జులై 3** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 6వ తేది ఆదివారం వేంపల్లెలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. గురువారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొప్పర్తిలో ఉన్న ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ నందు నిరుద్యోగ యవతి, యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో చర్చించినట్లు చెప్పారు. బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి విన్నపం మేరకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వేంపల్లెలో మెగా జాబ్ మేళాను శ్రీ వీరాంజనేయ సర్వీస్ ఆధ్వర్యంలో ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రోడ్సన్ ఆపరేటర్ ఉద్యోగం కొరకు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బిఈ, బిటెక్ పాస్ అయిన వారు అర్హులు అన్నారు. వయస్సు 19 నుండి 32 సంవత్సరాలు లోపల ఉండాలని చెప్పారు. జీతం రూ 12400 నుండి రూ 18 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఫిఎఫ్, ఈఎస్ఐ, ఓటి తో పాటు అటెండెన్స్ బోనస్ కీంద రూ 1000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఉద్యోగానికి ఎంపికైన వారు కొప్పర్తికి వెళ్లేందుకు ప్రతి రోజూ వేంపల్లె నుండి ఉచిత బస్సు సౌకర్యం కూడ కల్పించడం జరుగుతుందని చెప్పారు. డ్యూటి సమయంలో ఉచిత భోజన సదుపాయం ఉంటుందని చెప్పారు. వైద్య సౌకర్యం కూడ ఉంటుందని చెప్పారు. మరిన్ని కంపెనీల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. కాబట్టి ఈ జాజ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందిలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఇనాయతుల్లా, వేమకుమార్, వీరబద్ర, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్ తో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపు

**పులివెందుల పల్లె వెలుగు జులై 3** పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,జిల్లా సమగ్ర అభివృద్ధి సాధన లక్ష్యంగా జులై 21 నుండి 23 వరకు బద్వేల్ లో జరగనున్న సిపిఐ 25వ జిల్లా మహాసభల జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గారి చంద్ర పిలుపునిచ్చారు. వేంపల్లి ఎస్టియు ఆఫీసులో గురువారం జరిగిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిరభేంచి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్.డి.ఏ 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత, పన్నుల భారం తగ్గింపు, ధరల నియంత్రణ, ప్రతి అకౌంట్లో లక్షల డబ్బు జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాల అమలులో వైఫల్యాన్ని ఎండగడుతోందన్నారు. సంపద సృష్టిలో బాగస్వామ్యమవుతున్న కార్మికులు, కర్షకులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందన్నారు. విభజన హామీలయిన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, జాతీయ హెూదా కలిగిన పోలవరం పూర్తికి నిధులు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆర్థిక లోటు భర్తీ, విద్యా, వైద్య సంస్థల సాధనకై దశలవారి పోరాటాలను సాగిస్తామన్నారు. భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు భిన్నంగా మిగులు జలాలను కూడా పంపిణీ చేస్తూ బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ వెనకబడిన రాయలసీమకు వ్యతిరేకంగా చేసిన మరణశాసనాన్ని సమర్థిస్తూ సూప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం, కృష్ణా? జలాలపై పునఃసమీక్ష పేరుతో బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్కు బాధ్యతలు కట్టబెట్టి సీమను శాశ్వతంగా ఎడారి చేసే చర్యలకు వ్యతిరేకిస్తూ ఆందోళన చేపడతామన్నారు. ఉగ్రవాదంపై పోరాటం పేరుతో దేశంలో ఉన్న ప్రతిపక్షాలపై, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలపై సంఘ్ చేస్తున్న సామాజిక మాధ్యమాల దాడులను ఖండిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలయిన సూపర్ సిక్స్ అమలు చేయాలని పోరాటం చేస్తున్నది. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలో గండికోట, వామికొండ, సర్వరావయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మం సాగర్, ఎస్.ఆర్ 1,2 బుగ్గవంక ప్రాజక్టులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిదులు, నికర జలాలు కేటాయించాలని దశలవారిగా ఉద్యమిస్తున్నదని తెలిపారు. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేధికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదన్నారు. . జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగానడిచిన చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్ మిల్ సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి తిరిగి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కడప - బెంగులూరు రైల్వే మార్గం పనులు, కడప నగర సుందరీకరణ, బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గండికోట, బ్రహ్మం సాగర్, సిద్దవటం, ఒంటిమిట్ట టూరిజం కారిడార్ పనులు అమలుకు నోచుకోవడం లేదు. రిమ్స్ దగ్గర ఐటి పార్క్, మైలవరం వద్ద అపెరల్ ఫార్క్ ఊసే లేదు. జెయంజె వద్ద మహిళా డైరీ అటకెక్కించబడిందన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి, సి.పి బ్రౌన్ లైబ్రరీకి నిధుల కేటాయింపులో తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో లేదన్నారు. జిల్లాలో రోడ్లన్నీ ద్వంసమై రాక, పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని. కడప తిరుపతి హైవే పనులు, కృష?పట?ం ఓబులవారిపల్లె మద్య రైల్వే కనెక్టివిటీ ఊసే లేదు. అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని పోరాటాలు చేస్తున్నది అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఏరియా సహాయ కార్యదర్శి బ్రహ్మం వేంపల్లి మండల కార్యదర్శి అంజనప్ప తదితరులు పాల్గొన్నారు




## ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తున్నాం.. రాష్ట హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ నగరంలోని 10వ వార్డు మరియు 48వ వార్డులో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రివర్యులు టి.జి. భరత్ నాయకత్వంలో కర్నూల్ నగరంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు సంతృప్తి చెందేలా సక్రమంగా అమలు చేయాలి






## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** :ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు సంత ృప్తి చెందేలా సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో స్వరా?ంధ్ర విజన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, స్వయం సహాయక సంఘాల మైక్రో క్రెడిట్ ప్లాన్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా సీ ఎస్ మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ వంద శాతం సంత ృప్తి గా ఉండేలా అన్న క్యాంటీన్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించుకుని పరిశుభ్రమైన ఆహారము అందించే చర్యలు తీసుకోవాలని, అన్న క్యాంటీన్ పరిసరాలలో పరిశుభ్రత గా ఉంచాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్లలో,మున్సిపాలిటీల్లో శాఖ పారిశుద్య చేపట్టాలని ఆదేశించారు..మహిళలపై వేధింపులు, నేరాలు జరక్కుండా చూడాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. డిస్టిక్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు..కీ పరామేన్స్ ఇండికేటర్లు అమలు చేసి ప్రతి సంవత్సరము 15% అభివ ృద్ధి సాధించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆగస్టు 15 లోగా నిర్దేశించిన విధంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునే లాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు ద్వారా కిచెన్ గార్డెన్స్, ఆక్వా కల్టివేషన్, బ్యాంబు కల్టివేషన్ మరియు మహిళ మార్ట్ ల అభివ ృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల లో మందులను సమకూర్చుకోవాలని, కాలువలు సిల్ట్ తో నిండిపోకుండా వెంటనే శుభ్రం చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు స్వఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అలాగే ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రపరచుకొని బ్లీచింగ్ పౌడర్లు వాడాలని సూచించారు. బాలింతలు ,గరిణీ స్త్రీలు లకు ఇచ్చే టేక్ హెూమ్ రేషన్ లకు సంబంధించిన ఈకేవైసీ అందరికీ వెంటనే చేయించాలని, వీరికి ఫేస్ రికగ్నిషన్ ద్వారా టేక్ హెూమ్ రేషన్లను అందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోవిడ్- 19 ద్వారా మరణానికి గురైన తల్లిదండ్రుల పిల్లలకు ఇవ్వవలసిన పరిహారం అందించే చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ల ఏర్పాట్లకు కావలసిన భూములను సేకరించాలని ఆదేశించారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, పిఎం కుసుమ్ ప్రాజెక్టుల కొరకు ఇవ్వవలసిన స్థలాలను వెంటనే అందజేసే చర్యలు తీసుకోవాలని మరియు పి యం సూర్యఘర్ ల ను లబ్దిదారులకు వెంటనే అందజేసే చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వీడియో కానారేన్స్ సమావేశంలో ఇంచార్జి కలెక్టర్ డా. బి. నవ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సిపిఓ హిమప్రభాకర్ రాజు, డిఆర్డిఎ పిడి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 6 మంది పేకాటరాయుళ్ల అరెస్టు.. రూ.2,050 నగదు స్వాధీనం.



**మహానంది, పల్లె వెలుగు** పేకాట శిబిరంపై దాడి చేసి 6 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో పేకాట (అందర్- బహార్) ఆడుతున్నారని సమాచారం రావడంతో, పేకాట శిబిరం పైదాడి చేసి 6 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద ఉన్న రూ.2,050 నగదు స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలు, యువత అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక పనులకు, వ్యసనాలకు పాల్పడవద్దని సూచించారు.

## సుపరిపాలనకు తొలి అడుగు: కార్యక్రమం డాక్టర్ గోగి శెట్టి నరసింహారావు:



**శిరివెళ్ళ : (పల్లె వెలుగు)**-మండలం వీరారెడ్డి పల్లె గ్రామం సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు పెనుకొండ పరిశీలకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు ని ఘనంగా సత్కరించిన పెనుకొండ బలిజ సంఘ ముఖ్య నాయకులు మరియు నేతలు. ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన డానికి వచ్చిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు పెనుకొండ పరిశీలకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు ని పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం బలిజ సంఘ ముఖ్య నాయకులు ఘనంగా పూలమాలతో సన్మానించారు. ఎన్నికల ముందు కూడా నియోజకవర్గం లోని బలిజ సంఘ నేతలందరిని కమ్యూనిటీ మీటింగ్స్ పెట్టి బలిజ సంఘ నేతలందరిని ఒకే తాటి పైకి తెచ్చి సవితమ్మ విజయం లో ముఖ్య పాత్ర పోషించారు..

# కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ మేధావుల ఫోరం విభాగం వైస్ ప్రెసిడెంట్ పదవులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ మేధావుల ఫోరం విభాగం వైస్ ప్రెసిడెంట్ గా బి. భీమశంకర్ రెడ్డి , కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ మేధావుల విభాగం సెక్రటరీగా లక్ష్మీపురం సత్యం రెడ్డి , కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎస్. హేమంత్ రెడ్డి గారు మరియు కర్నూలు జిల్లా మైనారిటీ విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మొగల్ రోమ్ బేగ్ నియమితులయ్యారు ఈ సందరరేగా ఈరోజు నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు పాణ్యం యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు..అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు క ృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు.. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు 28వ వార్డు కార్పొరేటర్ నారాయణ రెడ్డి ,26 వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి , 20వ వార్డు కార్పొరేటర్ లక్ష్మి రెడ్డి , వైఎస్ఆర్సీపీ నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి , బస్తిపాడు రమణారెడ్డి , మీరాపురం చంద్రశేఖర్ రెడ్డి , శివవరం మహేశ్వర్ రెడ్డి గారు, బాబు రెడ్డి , ఓర్వకల్లు ఎంపీపీ తిప్పన్నగారు,కల్లూరు ఆనంద్ , పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్,నన్నూరు తులసిరెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బురదమయంగా రహదారి పట్టించుకోని పంచాయతీ:



**శిరివెళ్ళ : (పల్లె వెలుగు)** మండల కేంద్రంలోని మూడవ వార్డు సాయిబాబా నగర్ వీధి కొద్దిపాటి వర్షానికి బురద మయంగా మారింది. 30 సంవత్సరాలకు పైగా కాలనీలో నివసిస్తున్న ప్రజలకు గ్రామపంచాయతీ అధికారులు మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశం లేకపోవడంతో నేటికీ సీసీ రోడ్డుకు మోక్షం లభించలేదని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. మేజర్ గ్రామపంచాయతీలో ప్రజలు నివసిస్తున్న కాలనీలో ఇంతటి బురదమయంగా దర్శనం ఇవ్వడం పట్ల అభివ ృద్ధికి అంతర్గత రహదారులు దూరంగా ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మూడవ వార్డు సాయిబాబా నగర్ వీధిని సిసి రోడ్డుగా నిర్మాణం చేపట్టేందుకు తీర్మానం చేయాలని కాలనీ ప్రజలు సూచించారు.

# అన్న క్యాంటీన్ లలో భోజనం నాణ్యతగా ఉండాలి

## ఇంచార్జి కలెక్టర్ డా.బి .నవ్య

**అన్న క్యాంటీన్ లలో భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి .నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు..**

**గురువారం సాయంత్రం కలెక్టరేట్లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ లో, పరిసరాలలో పారిశుద్ధ్యం ఉండేలా చూసుకోవాలన్నారు.. సరైన సమయానికి అన్న క్యాంటీన్లు తెరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ భోజనం నాణ్యత ఏ విధంగా ఉంది, ఏమైనా లోపాలు ఉన్నాయా అని ఆరా తీశారు.. భోజనం బాగుందని వారు సమాధానం ఇచ్చారు.. అయినప్పటికీ నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సంబంధిత సిబ్బంది ని ఆదేశించారు.

## బాల్య వివాహాలు పాక్సో చట్టాలపై మహిళలకు అవగాహన : సిఐ దస్తగిరి బాబు - ఎస్సై చిన్న పీరయ్య :



**శిరివెళ్ళ :( పల్లె వెలుగు)** మండలం ఇసుకపల్లి గ్రామంలో గురువారం పొదుపు మహిళలు, గ్రామస్తులతో పోలీస్ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా శిరివెళ్ళ సిఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలపై జరిగే నేరాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు డయల్ ?? కు సమాచారం అందజేయాలని సిఐ దస్తగిరి బాబు సూచించారు. శిరివెళ్ళ మండలంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిన్న పీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా మహిళలు, చిన్నారుల భద్రత లక్ష్యంగా అవగాహన కార్యక్రమాల ఏర్పాటు.



### శక్తి యాప్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు,టోల్ ఫ్రీ నంబర్స్ వాటి ఉపయోగాలు గురించి విద్యార్థులకు వివరించిన పోలీస్ అధికారులు.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నందు శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో ?? బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు.మహిళలు, యువతులు ఈ యాప్ను తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్ను వినియోగించాలి. ఉన్న శక్తి టీంల ప్రాధాన్యత, శక్తి యాప్ ల గురించి శక్తి యాప్ ఎలా ఉపయోగించాలి అందులోని ఫీచర్స్ 112 మరియు 1930 సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజెస్, ఈవ్ టీజింగ్ ,ర్యాగింగ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఏదైనా సమస్య వచ్చినప్పుడు 112 కాల్ ఉపయోగించి తమకు తాము ఎలా రక్షించుకోవాలో తెలియజేస్తూ సెల్ఫ్ డిఫెన్స్ గురించి తెలియజేస్తూ కాలేజీలో కానీ బయట వ్యక్తులతో గానీ ఏదైనా సమస్య వచ్చినప్పుడు వారి క్లాసులోనే కొంతమందికి వారియర్స్ గా సెలెక్ట్ చేసుకుని వాళ్ల కాలేజ్ లెక్చరర్ ను ఒకరిని మెంటర్ గ పెట్టి సమస్యల నుండి ఎలా బయటపడాలో తెలియజేయడం జరిగింది.



## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను మర్యాద పూర్వకంగా కలసిన నూతన - తహసిల్దార్ విజయ శ్రీ

**శిరివెళ్ళ:- పల్లె వెలుగు**



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను శిరివెళ్ళ మండలం నూతన తహశిల్దార్ ( ఎమ్మార్వో) గా విజయశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తాసిల్దార్ విజయశ్రీ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను కలిసి పుష్పగుచ్ఛానందించి క ృతజ్ఞ తలు తెలియజేశారు. అనంత రం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ శిరివెళ్ళ మండలంలోని ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి :జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులు జంగా రాణి, నాలుక రామ్మూర్తి, తరగంప కరుణలత ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?, ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలోని కాల్వపల్లి వద్ద ఉన్న ఇసుక స్టాక్‌పాయింట్ నుండి ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. వర్షాలు వల్ల మురుగు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి జరుగకుండా నియంత్రణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగను సామరస్యంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గూడూరు ఇన్చార్జి ఎస్సై




**గూడూరు పల్లె వెలుగు జూలై 3** మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గూడూరు ఇన్చార్జి ఎస్సై బివై స్వామి తెలిపారు ఇన్చార్జి ఎస్ఐ బివై స్వామి మాట్లాడుతూ ఎస్పీ విశాల్ పటేల్ ఆదేశాల మేరకు కోడుమూరు సూచన ప్రకారం గూడూరు పోలీస్ స్టేషన్లో ఇన్చార్జి ఆధ్వర్యంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్సై బి వై స్వామి మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలంతా కుల మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు పీర్ల చావిడి వద్ద పీర్ల ఊరేగింపు సమయంలో నిర్వాకులతోపాటు వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఎవరైనా వాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన అందించేందుకు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.బుధవారం ఆయన భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠాలు చదివించారు. విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి పెరిగేలా, అభ్యసనా సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని,ఇందుకోసం అదనపు సమయం కేటాయించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్, పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 5వ తరగతిలో నలుగురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యత్యాసం ఏంటని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచిగా విద్యాబ్యాసం జరుగుతుందని, ఉపాధ్యాయులు మంచిగా పాఠాలు భోదిస్తున్నారని తెలుపుగా విద్యార్థులను అభినందించారు.పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పూర్తి సంఖ్యలో పుస్తకాలు అందేలా చూడాలని సూచించారు.అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్య, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్ వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్‌వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆరోగ్య సమసమాజానికి కృషి చేయాలని సూచించారు. అంగన్ వాడి నుండే బాల్యం బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపిడిఓ నాగరాజు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్



**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని చట్టాన్ని అమలు పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రైవేట్ స్కూలు యజమానాలు యజమానులు మితిమీరిన ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాక అధిక ఫీజులను అరికట్టాలని, స్కూల్లో యూనిఫామ్స్ బుక్స్ అత్యధిక ధరలకు అమ్మకుండా చూడాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్లలో సరియైన వసతులు లేవని, వాటిని గుర్తించి బెస్ట్ అవలేబుల్ స్కీం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా బెస్ట్ అవలేబుల్ స్కీం పిల్లలకు అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. ఈ విషయంలోడీఈఓ పూర్తి పర్యవేక్షణ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదే కాకుండా ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వమే ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి స్కూల్ బస్సు పిల్లలకు గనుక వేస్తే వాళ్లు తప్పకుండా డ్రాప్స్ కాకుండా పిల్లలందరూ తూర్పు వస్తారు.ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. ఇక సాంఘిక సంక్షేమ గురుకులాలలో అనేక రకమైన సమస్యలు ఉన్నాయి.మరి గౌల్దొడ్డి లో అత్యధిక ప్రతిభ కనబరిచే అక్కడ బైపీసీ గ్రూపు వాళ్ళు లేక వాళ్లకు అనేక ఇబ్బందులు పడుతున్నారు 60 మంది స్టూడెంట్స్ దాన్ని కూడా ప్రభుత్వమే పరిశీలించాలి దీని మీద రేవంత్ రెడ్డి కూడా స్పందించాలి ఖచ్చితంగా నీటు, ఐఐటి కోచింగ్ తప్పకుండా ఇవ్వాలి.విద్యార్థులకు ఇదంతా చేయాలంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడని విద్యాశాఖ మంత్రి పదవీ తన దగ్గరే ఉంచుకున్నాడని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియంచాలని కేటాయించాలని అన్నారు. అంతేకాక విద్య సమస్యలు పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా రాస్తా రోకో చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని గౌలిదొడ్డి గురుకుల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చెందుతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి బొజ్జపల్లి మహర్షి, లాపాక అరబిందో, శనిగరపు గణేష్ బోయిని ప్రసాద్,లాపాక శేషి పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ మార్కెట్ కార్యదర్శిపై జరిగిన దాడికి నిరసన.



**కేసముద్రం, జులై 03 పల్లె వెలుగు** మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిపై వైస్ చైర్మన్ చేసిన దాడిని ఖండిస్తూ గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు ఆధ్వర్యంలో మార్కెట్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ లోని హమాలీ యూనిఫారం విషయమై మార్కెట్ కార్యదర్శిపై వైస్ ఛైర్మన్ దాడి చేసినట్లు అమరలింగేశ్వర రావు తెలిపారు. కార్యదర్శిపై దాడికి పాల్పడిన వైస్ ఛైర్మన్ పై కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు

## ఓపెన్ స్కూల్ పదవ,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**భూపాలపల్లి జులై 03 పల్లె వెలుగు ప్రతినిధి :** ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ లలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందెందుకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని గణపురం మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించవచ్చునని వారన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద మహిళ వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** రేగొండ మండలం కనపర్తి గ్రామానికి చెందిన సాదు కృష?వేణి భర్త వినీత్ వీరిది నిరుపేద కుటుంబం కృష?వేణి గత కొంతకాలం నుండి తలలో రక్తం గడ్డ కట్టిన సమస్యతో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబం ఆమె కోసం అప్పు చేసి ఆమెతలకు ఆపరేషన్ చేయించారు.మళ్లీ నెల తర్వాత మందుల కోసం హాస్పటల్ కు వెళ్లడానికి వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో అప్పుగా డబ్బుల కోసం ఎవరిని అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో బాధపడుతూ ఉండగా ఆ ఊరిలోని కొందరు జయశంకర్ ఫౌండేషన్ గురించి చెప్పడంతో వెంటనే వారు జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి ఆమె వైద్యానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మరియు ఆ ఊరి మాజీ సర్పంచ్ అన్నారపు సువర? రాజు, ఆకుల ప్రతాప్, సాధు సలేందర్, తోట ఈదయ, గోశాల వివేక్, మొర్రి గణేష్, మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి సమూలంగా నిర్మూలించేందుకు ముమ్మరం :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో టిబి (క్షయ) వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు స్క్రీనింగ్ పరీక్షలను ముమ్మరం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఢిల్లీ నుండి జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి మరియు మిషన్ డైరెక్టర్ డా ఊర్వశి బి సింగ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ పై జిల్లా కలెక్టర్లుతో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 95,669 మంది వల్నరబుల్ ప్రజలను గుర్తించి ఇప్పటివరకు 6,991 మందికి స్క్రీనింగ్ చేసినట్లుయి తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, టిబి నిర్ధారణకు అవసరమైన ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటు చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరీక్షలు అందుబాటులో ఉండేలా ఆర్బీఎస్‌కె వాహనాలను వినియోగిస్తామని వివరించారు.వీడియో కానారేన్స్‌లో జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి డా ఊర్వసి బి సింగ్ మాట్లాడుతూ, టిబిని ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యం అందించడం వల్ల వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవచ్చని, నిర్ధారణైన రోగులకు నిరంతర వైద్య సేవలు అందిస్తూ పర్యవేక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. నవీన్, వైద్యాధికారులు శ్రీదేవి, ఉమాదేవి పాల్గొన్నారు.



## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రానున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులకు సూచించారు.గురువారం చిట్యాల లోని ఎమ్మెల్యే మినీ క్యాంపు కార్యాలయం తో పాటు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో వేరువేరుగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మోత్కురి ధర్మారావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేపు హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి వెయ్యి మందికి తగ్గకుండా రావాలని సూచించారు. ఈ సమ్మేళనానికి మల్లికార్జున ఖర్గే పాటు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాల్లో పలువురు కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కొత్త న్యాయమూర్తులు

### తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు

### సుప్రీంకోర్టు కొలీజయం నుంచి కీలక సిఫారసులు

### ఏపీ హైకోర్టుకు తుహిన్ కుమార్ పేరు ప్రతిపాదన

### తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీల పేర్లు ఖరారు

### జూన్ 2న సమావేశంలో కొలీజయం నిర?యం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజయం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజయం కీలక నిర?యం తీసుకుంది.

వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజయం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృషా?రెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.





## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.
## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే.

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 3, పల్లె వెలుగు** కొమురం భీం (ఆసిఫాబాద్) జిల్లాబీ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్ తో కలిసి సందర్శించి వంటశాల, నిత్యవసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమ పద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం మూత్రశాలలు, సౌచాలయాలు, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు.

తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆభరణలోని ఖాళీ స్థలాలలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, వంటలో అవసరం అయ్యే కూరగాయల కొరకు బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాటో ఇతర మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# బహిరంగ చర్చకు సిద్ధమా ..?

## అహంకారంతో అసత్యపు ఆరోపణలు మానుకోకపోతే, రాబోయే ఎలక్షన్లలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.
## సింగల్ విండో డైరెక్టర్ ధర్ని మధుకర్.

**మంచిర్యాల బ్యూరో జులై 3 పల్లె వెలుగు** అసత్యంతో కూడిన కల్పిత ఆరోపణలు మానుకోవాలని సంబంధిత ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సింగల్ విండో డైరెక్టర్(21వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్) ధర్ని మధుకర్ మాజీ ఎంపీపీ (బి. ఆర్.ఎస్.) బేర సత్యనారాయణకు సవాల్ విసిరారు. గురువారం మంచిర్యాల జిల్లా, నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 2వ తేదీన స్థానిక ప్రెస్ క్లబ్ లో బేర సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడిన అసత్యపు ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరాధారణమైన వాక్కులు అంత మంచివి కావని హితువు పలికారు. తాను ఎవరి భూములను అక్రమంగా తీసుకోలేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఆధారాలతో నిరూపిస్తే దైవ సాక్షిగా ఆ భూములను ఈ ప్రాంత ప్రజలకు బే షరతుగా పంచుతానని పత్రికా ముఖంగా తెలుపుతున్నానని అన్నారు. తగిన ఆధారాలతో శనివారం సర్వేనెంబర్ 8 లోని రైస్ మిల్లు వద్దకు వస్తే నేను అన్న మాటలకు కట్టుబడి ఉంటానని అన్నారు. నీ పబ్బం గడుపుకోవడానికి రాజకీయ లబ్ధి కోసం అనేక పార్టీలు మారావే కానీ నిన్ను గెలిపించి రాజకీయంగా పదవులు కట్టబెట్టిన 21వ వార్డు ప్రాంత ప్రజలకు ఏ విధంగా నువ్వు సహాయం చేయలేదని విమర్శించారు. నువ్వు ఎంపీపీ స్థానంలో ఉండి రొడ్డ రాజేశం, గాజుల విజయలక్ష్మి, తిప్పని పద్మ, పోతురాజుల రమేష్ వంటి పేద ప్రజలకు సంబంధించిన భూములను అక్రమంగా లాక్కొని వారిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన విషయాన్ని మర్చిపోయావ అని గుర్తు చేశారు. వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా 21 వార్డులో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక రాజకీయంగా భవిష్యత్తులో తన ఉనికిని కోల్పోతాడనే ఉద్దేశ్యంతో అసత్య ప్రేలాపనలు పేలుతున్నాడని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి తాను సిద్ధమని ప్రజల మద్దతు ఎవరికో వేచి చూడాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

## పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి.
## లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.
## ఏ.ఐ.టీ.యూ.సీ. జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్.

**ఆదిలాబాద్ బ్యూరో జులై 3 పల్లె వెలుగు** కొమరం భీమ్ (ఆసిఫాబాదు) జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే పెండింగ్లో ఉన్న 5 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి డిమాండ్ చేశారు. గురువారం రోజున జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గజానంద్ కి అంద అందజేశారు. ఈ సందర్భంగా ఏ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలతో సహా పస్తులు ఉంటున్నారని అన్నారు.జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



కార్మికుల డిమాండ్సబీ

1.కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలి. 2. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాన్ని పర్మినెంట్ చేసేలోపు రూ. 26 వేలు చెల్లించాలి. 3. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. 4. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో 3 నుంచి 5 నెలల బకాయిలు ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి. 5. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలి. 6. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సం?రానికి 15 క్యాజువల్ లీవులు అమలు చేయాలి. 7. సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె, బ్లౌజులు, జాడుకట్టలు తదితర పనిముట్లు సకాలంలో ఇవ్వాలి. 8. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదు, ప్రభుత్వరంగ సంస్థలలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి.

## జిల్లాలో శ్రీనాథ్ చేసిన సేవలు గుర్తుండిపోతాయి :జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూలై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా పౌర సరఫరాల అధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రశంసనీయ సేవలందించిన శ్రీనాద్ బదిలీపై పెద్దపల్లి జిల్లాకు వెళ్లారు. 2024 ఆగస్టు 22న భూపాలపల్లి జిల్లాకు వచ్చిన ఆయనను పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ బుధవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎం రాములు, పౌర సరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు,రేషన్ బియ్యం సరఫరా వంటి కీలక అంశాల్లో శ్రీనాద్ అంకితభావంతో పని చేశారని కొనియాడారు. జిల్లాలో ఆయన చేసిన సేవలు గుర్తుండిపోతాయని తెలిపారు.అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మృతి రాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం



**కల్వకుర్తి : పల్లె వెలుగు :-** కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీనివాస్ నాయక్

పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీకి చెందిన డాడీ శాంతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీనివాస్,మృతి చెంది న శాంతి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోబాలు నాయక్ మున్న నాయక్ దేశ నాయక్ కిషన్ నాయక్ సంధ్య నాయక్ గోపియా నాయక్ విమల్ నాయక్ శ్రీను మైపాల్ నాయక్ తదితరు లు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న గారి సహకారంతో ఆర్థిక సహాయం:



**నాగర్ కర్నూలు జిల్లా. (పల్లె వెలుగు దినపత్రిక ):**కల్వకుర్తి నియోజకవర్గం, వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనీపల్లి గ్రామానికి చెందిన దుబ్బ మోహన్. అకస్మాత్తుగా మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్నగారు మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా 3000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఉప్పల ట్రస్టు సభ్యులు సిద్ధగోని రమేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మగోనీ నాగయ్య గౌడ్ గుద్దటిబాలరాజు దూల గేల్వయ్య కృష?య్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత - శ్రీరాములు అందెల



**పల్లె వెలుగు దినపత్రిక:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో గౌరవనీయులు శ్యామ ప్రసాద్ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ పురస్కరించుకొని ఈరోజు బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి వ్యవసాయ క్షేత్రంలో కిసాన్ సంవాద్ కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములులిమాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డిలి హాజరై మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం అధికం కావడంతో పర్యావరణం పై పేను ప్రభావం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో తమ వంతుగా చెట్లను నాటి పర్యావరణన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర్రే మల్లేష్ యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర? రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రామోజీ అమితా శ్రీశైలం చారి, సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి, మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పాలు బాయ్ లక్ష్మణ్, గూడూరు శేఖర్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, మర్రి అంజిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ నిమ్మల రవికాంత్ గౌడ్, ఏనుగు బుచ్చిరెడ్డి, ఏనుగు జంగారెడ్డి, తోట అరేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ముదిరాజ్, బంగారు సుమన్, లాలం బాల నరసింహ యాదవ్, ఎడ్ల శ్రీశైలం ముదిరాజ్, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

# వేతనాలు అందక అవస్థలు

## మూడునెలలుగాఎదురుచూపులు - పట్టించుకోని అధికారులు బొల్లంపల్లి గ్రామంలో రోడ్లను కాలువలను శుభ్రం చేస్తున్న కార్మికులు

**వెల్దండ జులై 3 (పల్లె వెలుగు దినపత్రిక)** 0 గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది ప్రత్యేక పాలనలో కార్మికులకు వేతనాలు అంధకా నానా అవస్థలు పడుతున్నారు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా నిత్యం పనిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు పంచాయతీల ఖాతాలో ఖాళీగా ఉండటంతో కనీసం వీధిలైట్లు బోరు మోటర్లు మరమ్మతులు డాక్టర్ ట్రాక్టర్కు డిజిలు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉన్నాయి మండలంలోని 32 గ్రామపంచాయతీలో మొత్తం 16 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు ప్రభుత్వం ఒక్కొక్కరికి 9500 వేతనాలు చెల్లిస్తున్నారు మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్మికుల గాను 30.20 లక్షలు పెండింగ్ లో ఉండడంతో కార్మికుల కుటుంబ పోసిన భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**మూడు నెలలుగా...** మండలంలోని కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించేందుకు కనీసం 10. అంటే ఏడు లక్షలు ట్రాక్టర్ డీజిల్ కోసం మరో 10 లక్షలు అవసరం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు ప్రభుత్వం నుంచి మూడు నెలలుగా ఎలాంటి నిధులు మంజూరు రావడం లేదు దీంతో ప్రతి పంచాయతీల్లో కార్మికులకు మూడు నెలలకు పైగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయి కొన్ని గ్రామ పంచాయితీలలో ఇంటి పనులు ఇతర టాక్సీలు వసూలు చేసి రెండు నెలల వరకు వేతనాలను అందించినట్లు అధికారులు పేర్కొంటున్నారు



**నిధులు మంజూరు లేక....** గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంగం రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యేవి దీంతో2022 ఆగస్టు నుంచి ఎస్ ఎఫ్ సి నిధులు మంజూరు కావడం లేదు గ్రామ జనాభాకు అనుగుణంగా ఒక్కొక్కరికి రూ.812 చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తుంది గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు మంజూరు కావడం లేదు దీంతో కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు భారంగా మారింది

# కాటారంలో మిషన్ భగీరథ నిర్లక్ష్యం



## నీటి కోసం అల్లాడుతున్న ప్రజలు

**భూపాలపల్లి జులై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో మూడు వారాలుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాటారం రెవెన్యూ గ్రామానికి నీరు సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ పగిలిపోయిన తర్వాత, దాన్ని రిపేర్ చేసిన మరుసటి రోజే మళ్లీ భారీ లీకేజీ ఏర్పడింది. జేసిబి సహాయంతో మట్టిని తొలగించగా పైప్‌లైన్ పూర్తిగా ధ్వంసమైపోయింది. బుధవారం మరమ్మతులు చేసినట్లు గ్రామ కార్యదర్శి ప్రకటించినా, వాటర్ ట్యాంక్ నుండి నీరు వదిలిన వెంటనే లీకేజీ పాయింటులో భారీగా నీరు కారడంతో ప్రజలకు తాగునీరు అందలేదు.

**పాలన లేక.. పరిష్కారాలు కనిపించని పరిస్థితి** కాటారం గ్రామపంచాయతీకి పాలకవర్గం లేకపోవడం, నిధుల కొరత, ప్రత్యేక అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వంటి పరిపాలనా లోపాలు సమస్యను మరింత దుశ్చింతకు గురి చేశాయి. పైప్‌లైన్ రిపేర్‌కు కావాల్సిన నిధులు లేకపోవడంతో పనులు రోజుకోసారి ఆగిపోతున్నాయి. మండలానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న డీఆర్డీఓ నరేష్ బదిలీ అయ్యాక కొత్తగా వచ్చిన అధికారికి ఇప్పటి వరకు బాధ్యతలు అప్పగించక పోవడంతో స్థానిక సమస్యలు జిల్లా స్థాయికి చేరకుండానే నిలిచి పోతున్నాయి.

మంత్రి పర్యటన %--% అధికారుల నిర్లక్ష్యం మారలేదు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కాటారం పర్యటించి నప్పటికీ నీటి సమస్యపై స్థానిక అధికారుల నిర్లక్ష్య ధోరణి అలాగే కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతులు పంపినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం కనబడక పోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మండల కేంద్రంలో మంచినీటికి ప్రజలు పోరాడాల్సిన దుస్థితి**

మిషన్ భగీరథ వంటి ప్రజా సంక్షేమ పథకం అయినా, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల కేంద్ర మండలమైన కాటారంలో కూడా తాగునీటి కోసం ప్రజలు రోజువారీగా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే పైపులైన్‌ను పూర్తిస్థాయిలో మరమ్మ త్తులు చేసి, బాధ్యతాయుతంగా స్థానిక పరిపాలనను పునర ద్ధరించాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# డిజిటల్ చదువులకు ప్రతి విద్యార్థి సన్నద్ధం కావాలి

## విద్యార్థులకు ల్యాప్టాప్ లను అందజేసిన. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సన్నద్ధం చేసేందుకై తన వంతు సహకారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఉచిత ల్యాప్టాప్ ల పంపిణీ కార్యక్రమం...

**వెల్దండ జులై 3 (పల్లెవెలుగు దినపత్రిక):** ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పట్టణ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (%+అతీశ్రీం%) పాఠశాలకు " తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(%జూశాఖ%) మరియు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో " "ఉచితంగా(ఎనిమిది)ల్యాప్టాప్ ల అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు.." ఈ సందర్భంగా సుంకిరెడ్డిగారు మాట్లాడుతూ... మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సన్నద్ధం కావాలని,వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి,వారిలోని ప్రతిభను ప్రోత్సహించి,వారిలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తన వంతు ప్రయత్నంగా ల్యాప్టాప్ లను అందజేస్తున్నాని,డిజిటల్ యుగంలో విద్యార్థులు మరింత సమగ్రమైన,మెరుగైన విద్యను పొందడానికి డిజిటల్%ఆ% కంప్యూటర్ తరగతులు సహాయపడుతాయని,విద్యార్థులు కంప్యూటర్ కోడింగ్ లాంటి తదితర కొత్త విషయాలపై పాఠశాల దశలోనే అవగాహన కల్పించాలని,కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని తదనుగుణంగా తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు..



ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...

మా పాఠశాలకు ఎలాంటి సహాయం అడిగిన వెంటనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు స్పందించి, సహాయ సహకారాలు అందిస్తున్నారని,గతంలో విద్యార్థులకు వాష్ రూమ్స్ విషయంపై స్పందించి వెంటనే ఒక లక్ష రూపాయలతో వాటికి మరమత్తులు చేయించారని,అలాగే ఈరోజు మా విద్యార్థులు అడిగిన వెంటనే ఉచితంగా ల్యాప్టాప్ లను అందించి అన్ని విధాలుగా మా పాఠశాలను సహాయ,సహకారాలు అందిస్తూ మా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని,

వారికి మా పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో... పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ రత్నం, ఉపాధ్యాయులు మురళితో పాటు సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,లాలూ నాయక్, నర్సింగ్,రమేష్,రఘు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

**అచ్చంపేట జులై 3 (పల్లె వెలుగు న్యూస్):** అచ్చంపేట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో స్మశాన వాటిక నిర్మించే మూడు సంవత్సరాలు దాటినప్పటికీ రాత్రి వేళలో దహన సంస్కారాలు చేసే వారికి వెలుతురు ఏర్పాటు చేయకపోవడంతో పాటు నీటి వసతి కల్పించకపోవడంతో పట్టణ ప్రజలు సెల్ ఫోన్ యొక్క టార్చ్ లైట్ల సమక్షంలోకార్యక్రమాలు చేసుకునే దుస్థితి ఏర్పడింది. అంతేకాకుండా గత పాలకులు ప్రస్తుత పాలకులు పట్టణ ప్రజలకు ఆహ్లాదం కొరకు ఏర్పాటు చేసిన మినీ ట్యాంకుబండును శుద్ధి చేసి వెంటనే వాడకలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి మురుగు కాలువ మరమ్మతులను, మరియు ఉప్పునుంతల రోడ్డులో, బస్టాండ్ ఎదురుగా నత్త నడకన నిర్మిస్తున్నటువంటి వంతెన పనులను త్వరితగతుకున్న పూర్తి చేయడంతో పాటు,పట్టణంలో ఉన్న 20 వార్డులలో క్రమం తప్పకుండా మరమ్మతు లకు గురైనటువంటి సేకరణ ఆటోలని వెంటనే రిపేరు చేసి ప్రతి రోజు చెత్త సేకరణ చేసి మహిళల యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మరియు పాలకమండలి స్పందించి సమస్యలను పరిష్కరించినట్లయితే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి పట్టణ ప్రజలకు అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంగ్య నాయక్ మండికారి బాలాజీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామచంద్రయ్య జగదీష్ గౌడ్ తేజస్విని లలితా బాయి మహేశ్వరి పట్టణ ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్ అంతటి వెంకటేష్ కృష్ణ?రాజు భయ్యా రాజు గోలి రేణయ్య రమేష్ అభినయ్ మాలిక్ నాయక్ మరియుబీజేవైఎం నాయకులు శివచంద్ర గౌడ్ చందూలాల్ తదితరులు పాల్గొన్నారు



## పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని కడ్తాల్ తహసీల్దారికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం.



**కడ్తాల్(పల్లె వెలుగు దినపత్రిక):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని కడ్తాల్ తహసిల్ధార్ ముంతాజ్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది .ఈ సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లను ,ఫీ రేయంబర్సుమెంట్ విడుదల చెయ్యడం లేదు.పేద ,మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ పైన ఆధార పడి చదువుకుంటున్నారు వారికి సకాలంలో స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ అందక చదువుకు దూరం అవుతున్నారు. కళాశాలలు ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతిస్తున్నాయి. ఫీజులు కట్టలేక విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు.ఫీజు కట్టని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు దానితో వారు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం మేల్కొని వెంటనే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు.లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.వినతి పత్రం అందించిన వారిలో నగర కార్యదర్శి పవన్ నాయకులు రమేష్ ,సందీప్ ,హరీష్ గౌడ్ ,హేమంత్ ,విషు? ఉన్నారు .

# ఉరివేసుకొని యువకుడి మృతి

### సోషల్ మీడియాలో ప్రశ్నించాడని పోలీసుల ఒత్తిడి..?

### కేసులు నమోదవుతాయనే నెపంతో ఆత్మహత్య

### ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంచల్వాయిలో విషాదం

### బంధువుల ఆందోళన



**ములుగుజులై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన యువకుడు చుక్క రమేష్ (24)ను పోలీసులు వేధించడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఆరోపించారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. యువకుడి మృతితో గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యులు చల్వాయి 163జాతీయ రహదారిపై ఆందోళన చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించడంతో తన అమ్మమ్మ వద్ద ఉంటూ పెరిగాడు. అయితే స్థానిక వాట్సప్ గ్రూపులో రమేష్ రెండు నెలలుగా ఇందిరమ్మ ఇండ్లపై పేదలకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపిస్తూ మెస్సేజ్ లు పంపుతూ ఆవేదన వెలిబుచ్చాడు. ఈ అంశంపై పలువురు పోలీసులకు ఫిర్యాదు చేయగా బుధవారం రమేష్ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు మరుసటి రోజు పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. దీంతో తనపై అక్రమ కేసులు బనాయిస్తారనే తీవ్ర మనోవేదనకు గురై గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్థులు 163జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఇల్లు కోసం ప్రశ్నించాడన్న కారణంతో వ్యక్తిని బెదిరించడం, కేసులు నమోదు చేస్తానని చెప్పడంతో యువకుడు మృతిచెందాడని, అందుకు కారణమైన వారిని శిక్షించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలని, బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న క్రమంలో ఏటూరునాగారంలోనే నాగజ్యోతిని పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుక ను అణిచివేస్తున్నారని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం అవివేకమని ఆమె విమర్శించారు. యువకుడు రమేష్ ను మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువత చావుతో సాధించేది ఏదీ లేదని, బతికి పోరాడి సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తదితరులు ఉన్నారు.

# భారీగా గుడుంబా పట్టివేత రెండు వాహనాలు స్వాధీనం

**ములుగు జులై 03 పల్లె వెలుగు ప్రతినిధి:** వెంకటాపురం (రామప్ప) మండల పోలీసులు గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా గుడుంబా పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%శా% ప్రధాన రహదారిపై తనిఖీలు చేపట్టిన సందర్భంగా సి.జి వైపు నుంచి వస్తున్న ఆటోలో 360 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.1.44 లక్షలుగా అంచనా వేయబడింది. ఆటోకు ఎస్కార్ట్‌గా వస్తున్న బైకును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు కన్నెబోయిన మల్లేష్, నిమ్మల మనోజ్‌లను అరెస్ట్ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్ఐ కె. తిరుపతిరావు, పీఎస్ఐలు తిరుపతి రెడ్డి, సాయిక [illegible] లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అలాంటి అక్రమాలకు సంబంధించి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.



# మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలి!

## - రైతులు పల్ప్ పరిశ్రమలతో ముఖ్యమంత్రి సమావేశం



**చిత్తూరు జిల్లా , ((పల్లె వెలుగు కుప్పం జూలై 3**: మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కుప్పంలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్ , పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని ఈ సమావేశంలో అధికారులు సీఎంకు వివరించారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్ , ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని , యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మద్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి** మామిడి పంటలో ఎరువులు పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అంతా నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు , పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్ , ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.

# 70 శాతం హామీలు అమలు చేశాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



## నియోజకవర్గంలో 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## సీఎం చంద్రబాబు నాయుడు విజన్ గల నాయకుడు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజేష్ గౌడ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 3(పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని 5 వార్డ్ సామిల్ వీధిలో గురువారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు.సామిల్ వీధిలో పర్యటించి ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా టిటిడి అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వచ్చిన వెంటనే దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. డీఎస్సీ నోటిఫికేషన్ , దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల ను, తల్లికి వందనం వంటి హామీలన్నింటినీ ఇప్పటికే నెరవేర్చడం జరిగిందని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని కూడా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. వైసిపి నాయకులు పోటీని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని ఆమె తెలిపారు ఆళ్లగడ్డ ప్రజల కోసం సోలార్ పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని నియోజకవర్గంలో తీర్చడం కోసం 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు వైకాపా నియోజకవర్గానికి ఏమైనా పరిశ్రమలు తీసుకొచ్చారా అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. ప్రజలకు మీ మీద నమ్మకం లేకనే ప్రతి పక్ష హోదా లేక కూడా ఇవ్వలేదని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు అన్నారు మీరు ఇలాగే అసత్య ప్రచారాలు చేస్తే రాబోయే రోజుల్లో మీ పార్టీ వైపు కూడా ప్రజలు కన్నెత్తి చూడరని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు టిడిపి అధ్యక్షుడు టీటీడీ బోర్డు మెంబర్ . మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ గల నాయకుడని రాష్ట్ర ప్రజలకు ఏం కావాలో అది చేసి చూపిస్తాడన్నారు. కూటం ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పి కిషోర్, పట్టణ ఎస్ఐ జయప్ప, మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, మండల శీలం హరికుమార్ రెడ్డి,టిడిపి నాయకులు, చింతకుంట జాఫర్ రెడ్డి,,నాగిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నాగాంజనేయులు, విష?వర్ధన్ రెడ్డి, బాల ఈశ్వర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్, ఆచారి, మాజీ కౌన్సిలర్లు, తేజ రెడ్డి సచివాలయ సిబ్బంది,, టిడిపి కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు



# కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు







**చిత్తూరు జిల్లా, కుప్పం జూలై ( (పల్లె వెలుగు** 3: రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్ తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలి." అని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణీల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# మెప్మా రిసోర్స్ పర్సన్స్ కు ప్రభుత్వం వరం

### అబియన్స్ లో మూడేళ్ల కాలపరిమితి జీవో

### పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెప్మా ఆర్పీలు

### ప్రభుత్వ నిర్ణయంతో ఆర్పీల్లో ఆనందోత్సాహాలు



**విజయవాడ చీఫ్ బ్యూరో జూలై 3 (పల్లె వెలుగు** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించిందన్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్ లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు.. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందోత్సాహాలకు గురయ్యారన్నారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పట్టణాల్లో ఉన్న పొదుపు సంఘాల్లో మహిళల ఆర్థికాభివృద్ధిలో మెరుగైన పనితీరు, ఫలితాలు చూపిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు మరియు పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్పీలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్పీలు మూడు సంవత్సరాల వరకే చేయాలన్న నిబంధన పెట్టి ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆ ఉత్తర్వులను అబియన్స్ చేసి వారి జీవితాలకు భరోసా కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఎమ్ డి శ్రీ తేజ్ భరత్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సంపత్, ఆర్పీ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరలు ఉన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు.. ఇంటింటికి సంక్షేమ సందేశం

### ఇంటింటి పర్యటన చేసిన రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల, ఏవిఆర్

### ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం





**నంద్యాల ప్రతినిధి. జూలై 04 . (పల్లె వెలుగు )**:ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని నంద్యాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని 15 వ వార్డు టిడిపి ఇన్చార్జి ఎబ్ నైజర్ ఆధ్వర్యంలో రెవిన్యూ క్వార్టర్స్ వీధిలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ నేతృత్వంలో ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు,ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడారు. ప్రజలకు ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి రూ.15 వేల రూపాయలు, దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. 204 అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచి 65 లక్షల మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని, 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టామని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమ విషయంలో కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తూ గూగుల్, టిసిఎస్, హెచ్సీఎల్, సుజలాన్, కాగ్నిజెంట్,ఎన్టీపీసీ, టాటా, ఎల్జీ తదితర కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు దక్కిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజల అభిప్రాయమే ప్రామాణికంగా తీసుకొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెదుర్ల రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ రామకృష?,మెగా నాగరాజు,.వేణు, నాగేశ్వరావు, నంద్యాల అసెంబ్లీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు పివీఎస్ ఉదయ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం




**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 3 (పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు 152 బూత్ ఇంటింటి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న బూతు ఇంచార్జి యాదవ సంఘం అధ్యక్షుడు విజయ భాస్కర్ పాల్గొన్నారు కార్యక్రమంలో కమిటీకన్వీనర్ నరసింహారెడ్డి రామసుబ్బారెడ్డి పుల్లయ్య యేసు రత్నం పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాల గురించి ప్రజలకు వివరించారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 03 ((పల్లె వెలుగు )** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (03.07.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది..ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష?, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. వృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో. నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృషా?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.



# రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వినియోగించాలి.

## ఏడిఏ శ్రీనివాస రావు

కేసముద్రం, జులై 03 (పల్లె వెలుగు వ్యవసాయంలో రైతులు పంటలకు రసాయన ఎరువుల బదులు సేంద్రియ ఎరువులను అధిక వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు తెలిపారు. మండలం లోని వెంకటగిరి, చంద్రు తండా, మహమూద్ పట్నం, కేసముద్రం విలేజ్ గ్రామాలలో వ్యవసాయ పంట క్షేత్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి సందర్శించారు. రైతులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ రైతు సోదరులు పంట అవసరాలకు మేరకు మాత్రమే యూరియా ఇతర ఎరువులను వినియోగించాలని, అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన, భూమి దెబ్బ తినడమే కాకుండా, రైతులకు అధిక ఖర్చులు పెరిగి నష్టాలు వస్తాయని తెలిపారు. యూరియాకు బదులుగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల ఎరువులు, చెరువు మట్టి వినియోగంతో భూసారని కాపాడాలని సూచించారు. పత్తి, వరి నారుమడులను, జీలుగ వేసిన పంట క్షేత్రాలను సందర్శించి పురుగుమందుల వినియోగం, వివిధ పంటలలో ఆశించే చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు మూస పద్ధతులను విడనాడి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చి కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు ఉన్న భూమి వివరాలు, ఆధార్ వివరాలు, మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకొని ఆయా కస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేసుకుని 11 అంకెల ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను పొందాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న సూచించారు. ఈ ఐడి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకానికి అనుసంధానం అవుతుందని, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం శ్రీనివాస్, డి రాజేందర్, కే రవి వర్మ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# వేధింపులు తాళలేక భయభ్రాంతులకు గురై యువకుడి ఆత్మహత్య..



ములుగు జిల్లా బ్యూరో( (పల్లె వెలుగు జులై 3 : గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ కొద్ది ఉంటున్నాడు అతడికి ఒక చెల్లి ఉంది ఆమె వివాహితురాలు కావడంతో అప్పుడప్పుడు అమ్మమ్మ తన చెల్లి వద్దకు వెళ్లి వస్తూ ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇళ్ల జాబితాను విడుదల చేయగా జాబితాలో అన్ని విధాలుగా అర్హతలు ఉన్న తన పేరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో లేకపోవడంతో మనస్థాపానికి గురి అయినాడు అన్ని విధాలుగా అర్హతలు ఉన్న తన పేరు లేక ఇబ్బంది పడేవాడు కానీ గ్రామంలో ఎలాంటి అర్హతలు లేకున్నా అనర్హులు లకు కూడా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వాళ్ళ పేర్లు ఉండేసరికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురి అయినాడు గత కొద్ది రోజులుగా బాధపడుతూ ఉండేవాడు ఈ నేపథ్యంలో గత రాత్రి ఇందిరమ్మ ఇల్లు జాబితాలో తన పేరు లేకపోవడంతో ఎంతో మనోవేదనకు గురి అయిన రమేష్ సామాజిక వేదికలో తన యొక్క బాధను ఆవేదనను పంచుకోగా ఇట్టి యొక్క సమాచారాన్ని గ్రామానికి చెందిన కొద్దిమంది కక్ష పెంచుకొని సామాజిక మాధ్యమంలో ఎలా పోస్ట్ పెడతావని గత రాత్రి రమేష్ నివాసానికి తన అమ్మమ్మ ఇంట్లో లేని సమయంలో కొద్దిమంది రమేష్ నివాసానికి వెళ్లి బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారు అని అంతేకాకుండా అతనిని అనేక రకాలుగా మానసిక శోభకు గురి చేశారు ఈ నేపథ్యంలో ఏమి జరుగుతుందో అని తెలియక తీవ్ర మనస్థాపానికి గురి అయిన రమేష్ ఎవరికి చెప్పాలో తెలియక భయభ్రాంతులకు గురి అయి, ఆత్మస్థైర్యం కోల్పోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుపెట్టుకొని చనిపోవడం జరిగింది.

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.




## సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.

కేసముద్రం, జులై 03(పల్లె వెలుగు :కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున మున్సిపాలిటీ ఇంచార్జ్ ప్రభాకర్ కు జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడికి గురి చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రం లోని కార్మిక, ఉద్యోగ వర్గం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గ శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చి పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందన్నారు. ఈ కోడు ట్రేడ్ యూనియన్లను, ఉద్యోగుల, కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించక పోగా ఉన్న ఉద్యోగాలు ప్రైవేట్ పరం చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని చెప్పినా కూడా కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికుల కడుపు కొడుతుందన్నారు. కనీస వేతనాలు అమలుకై కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్, బిర్రు కనక లక్ష్మి, అక్బర్, కొమ్ము భాస్కర్, సంతోష్, సుగుణ, రమ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 03 (పల్లె వెలుగు ) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (03.07.2025) శ్రీ కె. ఉదయా భాగవతార్, మైదుకూరు, కడపజిల్లా వారిచే శివలీలలు పై హరికథాగానం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ కె.సి. నటరాజ, కీబోర్డు సహకారాన్ని వై. శ్రీనివాసరాజు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ ???? పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# టీటీడీలో అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి



గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాయనున్నట్టు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. గత టీటీడీ బోర్డు హయాంలో ఆయుర్వేద మందుల తయారీ కోసం రూ.3.90 కోట్ల వ్యయంతో నాశిరకం యంత్రాలు కొనుగోలు చేశారని, కనీసం అవి ఉపయోగంలోకి రాలేదని తెలిపారు. పరకామణి, ఆయుర్వేద ఫార్మశీ, లడ్డూ కల్తీ.. చివరికి అన్నప్రసాదాన్ని కూడా నాశిరకంగా అందించారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇప్పటికే గత పాలకులను దేవుడు కఠినంగా శిక్షిస్తున్నాడు.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను' అని లక్ష్మణ్ తెలిపారు.

# అవినీతి అక్రమాలను, ప్రశ్నిస్తున్న గొంతులను అని చివేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు, పత్రికా విలేకరుల పైన జరుగుతున్నా దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం కాకులమర్రి లక్ష్మణ్ రావు గారు జిల్లా అధ్యక్షులు బడే నాగజ్యోతి గారు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్..

ములుగు జిల్లా బ్యూరో ( (పల్లె వెలుగు జులై 3 : ములుగు జిల్లాలో ప్రజాస్వామ్యం జాడే లేదు అవినీతి అరాచకాలు అక్రమాలపై ప్రశ్నించిన వారి ని వేధిస్తున్న మంత్రి అనుచరులు, పోలీసులు.. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు మంత్రి సీతక్క నియోజకవర్గంలో ఇప్పటికీ ముగ్గురు బలిదానం అయ్యారు....

కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అక్రమాలతో కోట్లు సంపాదించారని వారి పార్టీకి చెందిన ఇంకొక వర్గం వారు చేసిన ఆరోపణలని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే పోలీసులతో వేధించారు.. కాంగ్రెస్ నాయకుల అవినీతి పైన వార్తలు రాసిన పత్రికా విలేకరుల మీద భౌతికంగా దాడులు చేయడం , ములుగు నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీకి మంత్రి సీతక్కకు ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మరియు ఇతర వర్గాల వారిని వేధిస్తున్నారు... అడవిని నమ్ముకుని జీవిస్తున్నసామాన్య గిజనుల పైన , పోలీసుల మరియు ఫారెస్ట్ అధికారుల దాడులు పెరుగుతున్నవి.. ఇసుక దందాలు అవినీతి అక్రమాలు , భూ కబ్జాలు, ప్రశ్నించిన వారి పైన దాడులు ములుగు నియోజకవర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నవి.. అనర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పైరవీకారులకు బ్రోకర్లకు, పర్సంటేజీలు ఇచ్చిన ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం సీతక్క మార్కు రాజకీయంగా నడుస్తుంది.... కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను,జర్నలిస్టులను వేధిస్తూ కేసులు పెడుతూ,భౌతిక దాడులు చేస్తూ భయపెడుతున్న పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ నెల 7న



ప్రజా నిరసన కార్యక్రమం ములుగు జిల్లాలో చేపట్టబోతున్నాం ఈ కార్యక్రమా నికి ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరుతున్నాము..

# స్థానికంలో 80% స్థానాలు బీఆర్ఎస్‌కే: కవిత

కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇది బీఆర్ఎసకు ఉపయోగపడనుందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే.. 80శాతం స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్లకుంట్ల కవిత పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం కోసం తెలంగాణ జాగ ృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న రైల్‌రోకో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆమె తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో జాగ ృతి నాయకులు ఎవరైనా.. పోటీచేయాలని భావిస్తే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తిచేయాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే కేటీఆర్‌కు లేఖ రాయాలని తాను జాగ ృతి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశానని చెప్పారు. జాగ ృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు బీఆర్ఎస్ నాయకులు కూడా వస్తున్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే స్పష్టతనివ్వాలని కోరారు.



# రమేష్ మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కఠినంగా శిక్షించాలి:

## ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్

ములుగు జిల్లా బ్యూరో ( (పల్లె వెలుగు జులై 23 : ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ ఈరోజు ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్ చల్వాయి గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కోకిల మహేష్ మాట్లాడుతూ

ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేయడం ములుగులో ములుగు జిల్లాలు పరిపాటిగా మారిందని అన్నార ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత జిల్లా మంత్రి సీతక్క వాయిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశార ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా టిఆర్ఎస్ అండగా ఉంటుందని మనసూర్తిగా తెలియజేస్తున్నాను దయచేసి యువకులు మరియు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ గారు మా కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చలవిడిగా ఇసుక దొంగ ద్వారా గ్రావెల్ దొంగ





భూముల గంగా ద్వారా సంపాదిస్తున్న అక్రమ డబ్బును అడ్డం పెట్టుకొని జిల్లాలో ఇలా అమాయకుల ప్రాణాలను పని తీసుకుంటున్నారని వెనుకోండి నడిపిస్తూ ఈరోజు ఆజ్ఞతకు పాల్పడగానే మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నట్లు కోయిల మాయలు తెలిపారు పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటా ను మరియు వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు....

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com